ఆంధ్రభూమి

సర్వవిషయములను చర్చించు
సచిత్రాంధ్ర మాసపత్రిక.

స్థాపితము ౧౯౩౬
సాలుచందా 1-8-0

సంపాదకుడు :
ఆంధ్ర శేషగిరిరావు, బి.ఏ.

సంపుటము ౨. బహుధాన్య, ఆశ్వయుజము అక్టోబరు, 1938. సంచిక . ౩

మద్రాసు ఆంధ్రరాష్ట్ర రాజధాని

ఈనెల 8, 9 తేదీలలో మదరాసులో జరిగి విజయవంతముగ పర్యవసితమైన ౨౧-వ ఆంధ్రమహాసభ మద్రాసు ఆంధ్రరాష్ట్ర రాజధాని కావలయునని తీరుమానించినది. ప్రత్యేకముగ మద్రాసునుంచి ప్రచురించి 'ఆంధ్రభూమి' హృదయపూర్వకముగ కోరిన కోరిక ఇట్లు ప్రస్తుతము తీరుమానరూపముగ ప్రచేళిమమైనందులకు మేమెంతియు ఆమోదితుల మగుచున్నాము.

మద్రాసును ఆంధ్రరాష్ట్ర రాజధానిగ ప్రతిపాదించుచు ౨౧-వ ఆంధ్రమహాసభాహ్వాన సంఘాధ్యక్షులు మద్రాసునగరపూర్వ చరితను, అందు ఆంధ్రులకుగల ప్రాధాన్యతను సవిస్తరముగ, సహేతుకముగ వెల్లడించియున్నారు. 'మద్రాసునగరము మాదిఅని చెప్పుకొనుటకు ప్రజనావళికైన హక్కు ఏయెడల అట్టిహక్కు ఆంధ్రులదే. తెలుగువార నేకులు తమ స్వత్వమును ధారపోయగా మద్రాసైనది. కావున మద్రాసు తెలుగువారి మహానగరము. అచిరకాలములో జనింపనున్న ఆంధ్రరాష్ట్రమునకు ఈ మహానగరమే రాజధానియగునని నే నాశించుటయేగాక విశ్వసింతును.' అని వారి ప్రవచనము.

సభాధ్యక్షులు ఏహేతువుచేతకాని మద్రాసును ఒక్క ఆంధ్రరాష్ట్రరాజధానిగా ఏర్పఱచుటకు వీలులేని పక్షమున దానిని ఆంధ్ర, తమిళరాష్ట్రములకు జాయంటు రాజధానిగా చేయనగునని ప్రతిభాయుక్తముగ సూచించినారు. ఒకే నగరము రెండు ప్రభుత్వములక్రింద నుండుట అశ్రుతపూర్వము కాదని వారిట్లు నిదర్శనపూర్వకముగ నిరూపించినారు.

'ఒకేనగరము రెండుగా చీలి రెండుప్రభుత్వముల అధీనములో ఉండుట పలుతావులయందు కలదు. సికందరాబాదు, హైదరాబాదులు అట్లే ఉన్నవి. బెంగుళూరు కంటోన్మెంటు, బెంగుళూరు సిటీలు అ పద్ధతిగనే ఉన్నవి. బ్రిటీష్ కొచ్చిన్ నేటివ్ కొచ్చిన్‌లుకూడ ఆరీతిగనే ఉన్నవి.'

మద్రాసును ఆంధ్ర తమిళ రాష్ట్రములకు జాయంటు రాజధానిగా చేయుటకు కాన్‌స్టిట్యూషనల్ చిక్కులు ఏమియు లేవని ఇందుమూలమున సిద్ధాంతమగుచున్నది. మదరాసు శాసనసభల ఆంధ్రరాష్ట్రతీరుమానమును ఇండియామంత్రికి సిఫారసుచేసి పంపుచు మదరాసు గవర్నరు ఎర్‌స్కిన్ ప్రభువు మదరాసు నగరము ఆంధ్ర తమిళ రాష్ట్రములకు జాయంటు రాజధానిగా చేయవలయునని సూచించియున్నట్లు తెలియుచున్నది.

మదరాసు ఆంధ్రరాష్ట్ర రాజధాని కావలయునని ఆంధ్రమహాసభ తీరుమానించుటయు, తత్సందర్భమున మదరాసు గవర్నరుకూడ ఆవిధముగానే లోగడ సిఫారసు చేసియుండెనను వార్త పొక్కుటయు అగపడుటకు అప్పుడే గంగ వెఱ్ఱులు ఎత్తునట్లు చేసినది.

వారిప్పుడు మదరాసు గవర్నరు ఆంధ్రరాష్ట్రమునుగూర్చి, ఆంధ్రరాష్ట్ర రాజధానినిగూర్చి చేసిన సిఫారుసులు ప్రభుత్వగర్భమును చీల్చి బహిర్గతము చేయుటకు తాపత్రయపడుచున్నారు.

అరవలకు గంగవెఱ్ఱులు ఎత్తినవి, వారు తాపత్రయపడుతున్నారు. మదరాసున తామే పీటవెట్టుకొని ఉండుటకును, ఆంధ్రులకు ఉద్వాసన చెప్పుటకును వారుకుతూహలపడుచున్నారు. ఈకుతూహలమున వారు పరవశులై మదరాసు తమదిఅని నిరూపించుకొనుటకు చారిత్రకాధారములు అన్వేషించుచున్నారు. ఆ అన్వేషణలో వారికి కొన్ని నామమాత్రాధారములు దొరికినవి. వారు వానిని పట్టుకొని పల్లఱుపులు చేయుచున్నారు.

వారి పల్లఱుపులు కొన్ని వినుడు:

మద్రాసునగరము అశోకచక్రవర్తి కాలమునుండియు తమిళదేశములోనిదే అని వారు చెప్పుచున్నారు. ఇంతకును అశోకచక్రవర్తి కాలమున మద్రాసునగరము ఉండినదా? ఇది చరిత్రఎఱిగి చెప్పిన మాటయేనా?

మద్రాసుచుట్టును తమిళము మాటలాడు భాగముకావునను, మదరాసు తమిళము ప్రధానభాషగాగల ఒక రివిన్యూజిల్లానడుమను ఉన్నది కావునను మదరాసు తమిళరాష్ట్ర భాగమే కావలయునట. తమిళ అధికారుల ప్రాబల్యముగల మదరాసు గవర్నమెంటువారి రివిన్యూజిల్లాల సరిహద్దులు బ్రహ్మవ్రాతవలె తుడువరానివికావు అవి ప్రజలభాషనుబట్టి ఏర్పడలేదు. కాగా తమిళజిల్లాలో ఉండినంతమాత్రమున మద్రాసు తమిళులది కాజాలదు. భాషాప్రయుక్తముగ సరిహద్దులు ఏర్పడునప్పుడు ఇప్పటి రివిన్యూజిల్లాల సరిహద్దులెన్నియో మారగలవు- మారవలెను. అట్టిస్థితిలో ఇప్పటి సరిహద్దుల ప్రకారము మాదిగా ఉన్నది కావున ఎల్లకాలమునకు అది మాదే కావలయుననుట అత్యాశ అనిపించుకొనక మానదు.

తిరువళిక్కేణి, మైలాపూరు దేవాలయములు తమిళ సారస్వతమున సుప్రసిద్ధములై అతిప్రాచీనకాలమునుండియు ఉన్నవి. కావున వానిని ప్రస్తుతము లోగొనియున్న మదరాసు తమిళులది కావలయునని ఒక అఱపు. ఇదియు పల్లఱపే. ఆంధ్రసారస్వతమున శ్రీరంగమునుగూర్చి ఎన్ని కావ్యములు లేవు? అంతమాత్రమున శ్రీరంగము తెనుగువారిది అగునా? ఈవాదనను పట్టి తిరువళిక్కేణి, మైలాపురములు అరవవారివనిన శ్రీరంగము తెనుగువారిదని అంగీకరించుటకు అభ్యంతరము చెప్పకూడదు.

ఇంగ్లీషువారు ఈస్థలమును తెనుగునాయకునివలన పొందినారనినంతమాత్రముచేత మదరాసు తెనుగువారిదనుట పొసగదనియు, ఆ వాదము ప్రకారము ఒకప్పుడు చోళ (చోళులు తమిళజాతివారు) రాజ్యమైయుండిన కారణమున ఉత్తర సర్కారులు తమిళులవి కావయుండుననియు ఒక తమిళమహాశయుడు మదరాసుమెయిలు పత్రికలో వ్రాయుచున్నాడు. ఇట్లు వ్రాయునప్పుడు ఆతడు మొన్నమొన్నటివరకు దాదాపు తమిళదేశమునంతను తంజావూరు, మధుర ఆంధ్రనాయకులే పరిపాలించియుండుట మఱచియుండును. తమిళులు ఆంధ్రులను పాలించి ఎన్నోఏండ్లు ప్రాబడినవి. మొన్నమొన్నటివరకు మనము వారి ప్రభువులము. కాలదోషము ఎవరిహక్కులకు పట్టినదో పసిపిల్లవాడుకూడ చెప్పగలడు. మదరాసు ఉన్న ప్రదేశము తమిళరాజులైన చోళులపాలనలో ఒకప్పుడు ఉన్నది కావున ఇప్పుడుకూడ అది తమిళులదే కావలయునని మరియొక తమిళమహాశయుడు చేయువాదనకూడ ఈకాలదోషకారణముచేత పరాస్తమగుచున్నది.

ఇట్లు మదరాసు తమిళప్రదేశమను వాదనలన్నియు ఇసుకమీది వ్రాతలవలె, నీటిమీది వ్రాలులవలె నిలువజాలనివి అయిఉన్నవి. ప్రాదేశికముగగాని, చారిత్రకముగగాని అరవలకు మదరాసుమీద ఎట్టిహక్కునులేదు. కాని కొన్ని కారణములచే వారికిక్కడ ప్రస్తుతము సంఖ్యాధిక్యమేర్పడియున్నది. కావున వారుకూడ ఇచ్చట ఉండకతీరదు.

[౧౦౪౪-వ పుట చూడుడు.

ఆంధ్రవనితలుతలుచుకుంటే అరవకాఫీహోటల్లు మూలపడతాయి

ఆంధ్రరాష్ట్రోద్యమము : స్త్రీలు

ఆంధ్రపురంధ్రులు స్వరాష్ట్రవిషయమున
మూకీభావము వహించినచో వారియశశ్చంద్రికకు కళంకము.

రచయిత

మల్యాల వెంకటశివరామకృష్ణ

ఆంధ్రరక్తము పారుచు మెదడు పనిజేయుచున్న ప్రతియాంధ్రవ్యక్తియు గూడ నీరాష్ట్రోద్యమ విషయమై యాలోచించుట గాని, చర్చించుట గాని యొక్కసారియైన జరుపకుండినవారు గలరా? అట్టియప్రయోజకు లాంధ్రమాతగర్భమున బుట్టలేదని నానమ్మకము. అయినచో ఏల యీసమస్యకింకను తగినంతబలము చేకూరలేదు? ప్రతి విషయమునకు నేవో కొన్ని యడ్డంకు లుండకమానవు. అట్టిచో నీమహాసమస్యవిషయమునా యడ్డంకులు లేకపోవుట? అట్టి ప్రతిఘటనలు తొలగినపుడు ఆంధ్రరాష్ట్రము వచ్చినదన్నమాటే. ఇందు విషయమై ప్రస్తుతము ఆంధ్రసోదరులు సలుపుచున్న కృషి కింకను తగినశక్తి కావలయును. ఆశక్తి సమకూర్చు టెట్లు? అని ఇప్పుడు చర్చింపవలసినవిషయము.

ఈయుద్యమ మందభిమాన మందరకు నున్నది. కాని ప్రస్తుత మీయుద్యమము జరుపువారు అవకాశముగల కొద్దిమంది యుద్యోగులు, నిరుద్యోగులు, ఆంధ్రవిద్యార్థులు అభిమానముండియు నవకాశములులేని కొందరు చందాలు, పలుకుబడి, సలహారూపకముగా సహాయము చేయకపోవుటలేదు. ప్రపంచమంతయు స్వార్థముతో నిండియున్న యీకాలమున నీయుద్యమమున స్వార్థపరు లున్నారని కొందరనుచున్నారు. ఏలనన ఈయుద్యమములో పనిచేయు నిరుద్యోగులు ప్రత్యేకాంధ్రరాష్ట్రము వచ్చినప్పుడు సాటి నిరుద్యోగసోదరులతో పాటు తమకుగూడ నేవేని యుద్యోగములు దొరకునను నాశతోనని వీరివాదము అట్లే విద్యార్థులు

గూడ తమకును, త
చదువు పాఠశాలల
ఇతరులతో సమాన
వము గల్గుననెడి యాసతో,
కాని ఒకజాతి కంతకు స
ధించిన యిట్టివిషయములు వి
దృష్టిని దిలకించిన స్వార్థ వ
చుకొనబడవు. అట్లైనచో నా
తరులదృష్టితో నాంధ్రోద్య
గూడ స్వార్థపరాయణత్వమే
గును.

ఆంధ్రేతరోన్నతోద్యోగు
దనున్న యుపోద్యోగులు తమ
న్నతాధికారుల మనోభిప్రాయ
లకు వెరచి బహిరంగముగా
ద్యమమున పాల్గొనుటకు
చున్నారు. ఇట్టి స్థితిలో నీ
ధ్రోద్యమమునకు దోహద
సమకూర్చవలెను?

జాతీయోద్యమమువంక
డు అందు భారతదేశస్వాతం
మునకై పురుషులతోపాటు
నముగ స్త్రీలుగూడ తమస
లు ధారవోయుచున్నారే? ఏ
ధ్రరాష్ట్రోద్యమమున కట్టి స
సంపద? జాతీయోద్యమమున
సమయములలో వీరు పురు
గూడ త్రోసిరా జనిపించిరి?
భారతదేశమున స్త్రీ భర్త
యర్థాంగియన్న సూక్తి స
వర్తించును. అట్టిచో నాంధ్ర
మమందు స్త్రీలు పాల్గొన

నాంధ్రులలో సగముమంది ఆంధ్రరాష్ట్రము వాంఛించుట పై వార లనుకొనరా? ఆంధ్ర క తనపుత్రికలు వీరపత్నులు, రాతలు మాత్రమేగాక వీర లుగూడ గావలెనని కోరదా? ాద్యమమైనను జయప్రదముగా

కొనసాగవలె నన్నచో స్త్రీలు ముందంజ వేయవలదా?

ఆంధ్రసోదరీమణులారా! లెండు! ఆంధ్రమాత శుభాశీస్సుల నంది యామెకు స్వేచ్ఛ సంపాదించు గౌ రవము మీరే దక్కించుకొనుడు. స్త్రీలోకమున ప్రబోధము కల్గిన నేగాని యాంధ్రరాష్ట్రవాంఛ పల్లె పల్లెలందును వ్యాపింపదు. గాంధీ గారన్నను, కాంగ్రెసన్నను నై దేండ్ల యర్భకులనుండి ముదివ యస్సు ముత్తవ్వలకు గూడ దెలి యునే. దీనికి కారణమేమో యో చించితిరా? వార్తాపత్రికలును, బ హిరంగసభలును దీనికి కారణము గాదు. స్త్రీలు పట్టుదలతో చేసిన ప్రచారఫలితమే. అట్లే స్త్రీలంద రును మన మాంధ్రులమనియు, మనకు ప్రత్యేకరాష్ట్రము లేనిచో పరులదాస్యము తప్పదనియు, ఆం ధ్రరాష్ట్రము లేకపోవుటవలన కలు గుచున్న నష్టములు, ప్రత్యేకరా ష్ట్రమువలని సౌకర్యములు ప్రతివా రికి తెలియజెప్పవలెను. ఇట్టి ప్రచా రము స్త్రీలయందును, నిరక్షరు లగు కార్మికకర్షకులయెడను పని చేసినట్లు గంభీరోపన్యాసములు గల బహిరంగసభలు గాని, యుత్తేజక రములగు వ్యాసములు గల వార్తా పత్రికలుగాని నెరవేర్పజాలవు. ఆం ధ్రరాష్ట్రప్రచార మీవిధముగా చేయు భారము స్త్రీలయందే గలదు.

ఇంటింటి కేగి రాష్ట్రప్రచారము నకై చందాలు వసూలుచేయవల యును. చందాలు వసూలుచేయుట యందు పురుషులకంటె స్త్రీలే ఘటికురాండ్రనియు, స్త్రీలే యె క్కువ ధనమును వసూలు చేయ గలరనియు జాతీయోద్యమసందర్భ మున వెల్లడియైన సంగతియేగదా! అదిగాక సమయము వచ్చినచో సత్యాగ్రహమునదిగి జైలునకు వెళ్లుటకును- శిక్షల ననుభవించుట కునుగూడ వెనుదీయని వీరవనిత లాంధ్రమాతగర్భమున జనించిరను సంగతి లోకవిదితమేగదా! 1931 సంవత్సరమున జరిగిన సత్యాగ్రహ ములో మద్రాసునగరమునగల తమిళులు వెన్నుజూపినపుడు మద్రా సులో సత్యాగ్రహము సల్పి మద్రా సున నాంధ్రకీర్తి చిరస్థాయిగా నిల్పిన వీరవనిత యాంధ్రపుత్రిక యగు శ్రీమతి గుమ్మిడిదల దుర్గా బాయమ్మగారు గాదా!

మరియు ఆంధ్రుల కందరికి సం బంధించిన మహాసంస్థయగు నాం ధ్రమహాసభాసభ్యులసంఖ్య వ్రేళ్ళ పై లెక్కించవచ్చునే. హిందూ దేశమందును ఇతరప్రదేశములందు ను మూడుకోట్లకు పైగా నాంధ్రు లు గలరన్నచో నాసంఖ్యలో నీమ హాసభాసభ్యు లెన్నవవంతు? ఆం ధ్రులలో సగముమందియైన సభ్యు లైననే గాని యీసంస్థకు తగినబల ము చేకూరదు. కాంగ్రెసులోని పావులాసభ్యులరీతి నీమహాసభకు స భ్యులను జేర్పించు భారము ఆంధ్ర సోదరీమణులయందే గలదు. ప్రతి యాంధ్రాభిమానియు తానంతట

తాను సభ్యుడుగా జేరి యితరుల
జేర్పించవలెను. పై నుండి యుద్యమ
ములో పనిచేయుటకంటె ఇట్టి మ
హాసభసభ్యత్వమున నెక్కువ క్రమ
శిక్షణతో ప్రచారముజరుపుట కె
క్కువ యవకాశములు గలవు.
కాన మనసోదరీమణులంద రీసభాస
భ్యరాండ్రై తదితరసోదరసోదరీమ
ణులనందరను సభ్యులగా జేయుట
ముఖ్యకర్తవ్యము.

జాతీయోద్యమమున వన్నెకె
క్కిన యాంధ్రపుత్రికారత్నము లేల
బయటికి రాకున్నవి? ఆంధ్రేతరు
లగు కాంగ్రెసునాయకుల యాక్ష
వీక్షణములకు బాల్పడవలసివచ్చు
నని యా? సోదరీమణులారా! అట్లై
న్నటికి దలంపకుడు. మీ రీయుద్య
మమందు బాల్గొనినచో మీకీర్తి
ప్రతిష్టలు హెచ్చునేగాని యావం
తయు దరుగవు. రత్నమును సాన
పెట్టినచో వన్నెదరుగునా? మీస్వ
రాష్ట్రవిషయమున మూకీభావము
వహించినచో మీయశశ్చంద్రికకు
కళంకముగాదా? ఇంట గెల్చి రచ్చ
గెలువవలెనను సంగతి జాతీయనా
యకులకు గూడ దెలియదా?

స్త్రీ లీయుద్యమమున పాల్గొ
న్నచో నవకాశముచాలని వారి
మగవారిని కూడ నీవిషయమై పురి
కొల్పగల్గుదురు. స్త్రీలలో స్త్రీల
కును తద్వారా పురుషులకును జరు
గు ప్రచారమునకు గల కట్టుదిట్ట
ము పురుషులు చేసినచో నుండదు,
మన దేశమందలి జాతీయోద్యమమే
కాదు ఏదేశమందైన చూడుడు.
పురుషులుసల్పు పనికంటె స్త్రీపురు
షులు కలసిచేయు నుద్యమములే
జయప్రదముగా నెరవేరుచున్నవి.
నేటి చైనాదేశవనితలు తమప్రాణ
ములనైన సరకుగొనక దేశస్వాతం
త్ర్యమునకై శతఘ్నుల కెదురునిల్చి
జూపు సాహసము నాంధ్రస్త్రీ లం
దరును గుర్తించి తమకర్తవ్యము
నిర్ణయించుకొన్నచో నాంధ్రరా
ష్ట్రసిద్ధి దినములలోని మాటయ
గును. ఇది ప్రతియాంధ్రస్త్రీకిని
కర్తవ్యము, విధి.

ఇం కొక చిన్నసంగతి. ప్రస్తు
తము నాగరికతావ్యామోహమున
నాంధ్రయువకులు అరవకాఫీహో
టళ్లపై మోజుపడి యరవదేశము
నకు ప్రవహింపజేయు ధనప్రవాహ
ము నరికట్ట స్త్రీలేసమర్థులు. మీ
భర్తలకును సోదరబాంధవులకును
మీయిండ్లలో ఫలహారాదులజేసి
పెట్టుచో బ్రహ్మచెముడువలె ఎట్టి
స్థలమునకైనను ప్రాకు నీయరవ



ఫలహారపుగృహములు సవ
ముగ నశింపవా? దానివలన
దేశ మెంతధనవంత మగును.
పురుషుల కెంత యారోగ్య
వీనిచే గల్గు ననారోగ్యముచే
ద్యులకు చెల్లింపవలసిన సొ
కలసివచ్చును? ఆంధ్రాభిమా

క ఆరోగ్యము మితవ్యయము ుదలగు ననేకలాభములు చే ారు నీవిషయ మేయాంధ్రసోదరీ ణిమైన దలపెట్టెనా? ఈపని మీా తిలోనిదే గాదా'


ప్రతిస్త్రీయు ప్రతిపురుషుడును ాడ తనచేతలలో నాంధ్రత్వము ్యక్తీకరింపజేయవలెను. స్త్రీలంద నుగూడ దక్షిణాదికోకలు, ారసుచీరలు, పై గలమోజు చి ఉప్పాడ, పొందూరు బట్టల ోత్సహించవలెను. రాష్ట్రాభి ానము మీాలోను, మీాయిండ్ల ిగల ప్రతివస్తువునందును గూడ తిబింబింపజేయవలెను. అప్పుడే ారు ఆంధ్రనారీమణు లనిపించు ునుటకు పూర్ణార్హత గల్గిన వార ుదురు.

సోదరీమణులారా! ఏల మీారిం క ముందుకు వచ్చి నడుముకట్ట ? కాంగ్రెసులో వాసిగాంచిన ువతులు కాంగ్రెసుపెద్దల సెల నకై వేచియున్నచో తక్కుంగల ాంధ్రపుత్రికలైనను ముందునకు చ్చి యాంధ్రవనితలు నిర్వీర్యలను ుపకీర్తి గలుగకుండ పాటుపడ రా? మీాకువచ్చిన యపకీర్తి మన ాంధ్రమాతది మాత్రముగాదా? నమాత యస్వతంత్రత మనది ాదా? లెండు, ఆంధ్రరాష్ట్రము చ్చువరకు నన్యసుఖముల నొల్ల ని దీక్షవహింపుడు.

“అస్తి నాస్తి విచికిత్సా - -
- - - హేతుభూతం”గా

వుండాలన్నారు ప్రబంధకవులు

ఆడవారినడుములను



ఆ నడుములకి అలంకారంగా

నెం.	1	పెద్ద సైజు	12—0—0
		చిన్న సైజు	8—0—0
నెం.	2	పెద్ద సైజు	20—0—0
		చిన్న సైజు	15—0—0
నెం.	3	పెద్ద సైజు	20—0—0
		చిన్న సైజు	15—0—0
నెం.	4	పెద్ద సైజు	20—0—0
		చిన్న సైజు	15—0—0

టి. సి. ఎన్. వారి గోల్డెన్ మెటల్

వడ్డాణములను

ధరిస్తే

ఆ యంద మింతింత యని చెప్పతరంకాదు. అచ్చము బంగారవడ్డాణములాగే వుంటాయి.

వివరాలకు —

T. C. NAGALINGAPPA & Co.,

280, Walltax Road, Madras.

Sole Agent **PATEL STORES, Bezwada.**

ఉక్కుమనిషి రష్యన్ నియంత స్టాలిన్‌కు పక్కలోని బల్లెం ట్రాట్‌స్కీ.

లియాన్ ట్రాట్‌స్కీ

రష్యా విప్లవమునకు మూలకందము—
రష్యాసామ్యవాద జన్మదాత అయిన లెనెన్ కుడిభుజము—
రష్యావిప్లవసైన్యమునకు సర్వాధికారి—
అయినా నేడు అతడు దేశభ్రష్టుడై
సముద్రాలకు అవతల మెక్సికో దేశంలో
కొయాకన్ నగరంలోని నీలిరంగు మేడలో
నిరంతర ప్రాణభయంతో దాగివున్నాడు.

రచయిత:
కొత్తపల్లి శ్రీరామమూర్తి, యల్.యం.ఇ.

రష్యావిప్లవమునకు మూలకందము- రష్యాసామ్యవాద జన్మదాత అయిన లెనెన్‌కు కుడిభుజము- విప్లవసైన్యమునకు సర్వాధికారి- మాటలతో మానవులను ఉద్రేకులను చేయగలిగిన ప్రజ్ఞాశాలి- అట్టి ట్రాట్‌స్కీ లెనెన్ మరణానంతమున స్వలాభ ప్రేరితుడగు స్టాలిన్‌కు ఎదురొమ్ముమీద కుంపటి అయినాడు. ప్రక్కలోని బల్లెమైనాడు.

ట్రాట్‌స్కీ అనుజ్ఞయిస్తే అతని ఆజ్ఞను శిరసావహించే సైనికులు కోటిమంది ఉన్నారు. కాని దేశసౌభాగ్యమునకై త్యాగముచేసిన ఆతడు, ఆత్మసుఖమునకై దేశమును రక్తమయముచేయక రాజ్యలక్ష్మిని కాలతన్ని దేశాంతరుడైనాడు. ఎంత త్యాగియో ?

అట్టి దిట్టకు యూరప్పులో ఎక్కడా తలదాచుకొనుటకు నెలవులేక పోయినది. స్టాలిన్ నిప్పులు గ్రక్కుచు ఎప్పుడో ఒకప్పుడు ఆతనిని మ్రింగచూచుచున్నాడు.

నెహ్రూవలె శ్రీమంతుడై పుట్టియు జాతిదురవస్థచూచి మెట్టుదిగి తన సోదరులతో ఇడుములు పడినాడు ట్రాట్‌స్కీ.

నేడు తనను ద్రోహముచేసి దేశమునుండి వెడలగొట్టి చంపజూచుచున్న స్టాలిన్‌పై కత్తికట్టుట తన దేశహానియని ప్రజలే స్టాలిన్ యొక్క ఆశలను గుర్తించి వానిని పదచ్యుతుని చేయుదురని చూచుచున్నాడు.

ట్రాట్‌స్కీ నేడు మెక్సికోలో కొయెకన్ అను నగరమందు నీలిరంగు మేడలో దాగియున్నాడు అక్కడకూడా అతనికి శాంతిలేదు చంప ఎన్నో ప్రయత్నములు జరుగుచున్నవి. అందుచే అతనిని చూడ వచ్చిన వారిని పూర్తిగా పరీక్షించిగాని లోనికి విడువరు. లోనికి పోవునప్పుడు సాయుధులైన భటులుకూడా వుందురు. అట్లా తన ప్రాణములను కాపాడుకొనుచున్నాడు.

అతడు రోగిష్టి. కాగా మందు పుచ్చుకొనుటకు అమెరికాసంయుక్తరాష్ట్రములకు పోవుటకుకూడా భయపడుచున్నాడు. ఆనారోగ్యము అతని కార్యనిమగ్నతకు అడ్డు తగులుటలేదు. ఉదయం ఏడున్నరకు లేస్తాడు. ఇతడు నివసించు భవనమందలి ఉద్యానవనములోనే అటు నిటు తిరిగి తొమ్మిదిగంటలకు ఉదయపు భోజనం కావించి పనిలో నిమగ్నుడవుతాడు.

మధ్యాహ్నమందు తనసిద్ధాంతములనుగూర్చి పరిశోధనలను చేయును. సర్వకాల సర్వావస్థలయందు మందుతో దట్టింపబడిన పిస్తల్ అతని టేబిల్ మీద పేపరు వెయిట్‌గా ఉండును

ఇట్లు అరచేతి ప్రాణములపట్టుకొనియు ఇప్పటి రష్యానియంతక



లియాన్ ట్రాట్‌స్కీ

(జననము – 1877)

లెనిన్ వీలును ధ్వంసముచేసి స్టాలిన్ ట్రాట్‌స్కీని సైన్యశాఖామాత్యపదవినుండి తొలగించాడు. అప్పటికి సైనికులలో ట్రాట్‌స్కీపై అభిమానము పోలేదు. సైనికులు ట్రాట్‌స్కీ అనుజ్ఞకై చూచినారు. దేశములో తిరిగి అశాంతి తాండవమాడునని భీతిచే తనపదవీ వ్యామోహమును త్యాగముచేసాడు ట్రాట్‌స్కీ. అతని ఆత్మ దేశహితకాంక్ష అట్టిది! అట్టి వానిని హతమార్చవలయునని నేటి రష్యన్‌నియంత స్టాలిన్ యత్నము.

సింహస్వప్నమైయున్న ఈ మరద్రష్టవీరుని బాల్యము కొంత పరికింతము——

1877–వ సంవత్సరములో యాన్ వాస్కీ అను గ్రామమున అతడు జన్మించెను. అతనిపేరు హెవ్ డేవిడోవిన్. కాని అతనిపూరు వాసోవి మామిక్‌లో అతనిని అటని పూరుపేరుతోనే పిలిచేవారు. యానొవస్కీ ప్రాంతములు చాలారమ్యమగు పొలములతోను, తోటలతోను ఒప్పుచుండును——

తండ్రి ఒక మిల్లుయజమాని. అతడు చాలా అందగాడు విజ్ఞానవంతుడు. వ్యవసాయంకూడా విరివిగా చేయించేవాడు. వస్తువులు కొనుగోలు చేయడంలో మంచి నేర్పరి.

తల్లి పట్నవాసపుపిల్ల. కాగా అతని తండ్రి పల్లెటూరిపద్ధతులు ఆమెకు నచ్చేవికావు ప్రథమంలో. ఏవో కొన్ని చిన్న చిన్న తుఫానులు లేస్తోవుండేవి ఆసంసారసాగరంలో. కాని మొత్తంమీద వారు ఉభయులు చాలా అన్యోన్యంగానే వుండేవారు. ట్రాట్స్కీ తండ్రి తో పాటు తల్లికూడా పొలంమీదకు పోయి పనులు చేయించేది.

పొలంమీద, దూడలమీద, పశువులమీద చూపేశ్రద్ధ ఆదంపతులకు యింట్లో పిల్లలమీద చూపుటకు అవకాశం లేకపోయేది. ట్రాట్స్కీతండ్రి పిల్లలంటే అవకాశం చిక్కినప్పుడు అధిక ప్రేమతో చూచేవాడు.

ట్రాట్స్కీ తల్లిదండ్రులు విద్యావంతులనే చెప్పాలి. ఆదంపతులకు ఎనమండ్రుసంతానము. అందులో మన కథానాయకుడు అయిదవవాడు.

బాల్యంలో అతడు స్వయంగా ఆటబొమ్మలు తయారు చేసుకొని ఆడుకునేవాడట చెల్లెలితో. అతనిని ఆవూరిలోని పాఠశాలలో విద్య పూర్తి కాగానే పెద్దచదువుకని మేనమామగారి వూరు డెస్సానగరము పంపినారు.

అతడు చదువుకి వెళ్ళేటప్పుడు- మన విద్యార్థులు వాళ్ళవాళ్ళ ఊళ్ళనుంచి ఆవకాయ, గోంగూర పచ్చడి డబ్బాలు తెచ్చుకున్నట్టు - అతని పెట్టినిండా వెన్న, బిసకత్తులు, జామ్ మొదలగు తినుబండారములను పెట్టి పట్టుకొని వెళ్ళినాడట.

బాల్యంలోనే తనబిడ్డడు కండ్ల ముందరనుండకుండ దూరమౌతున్నాడుకదా యని ఆతనితల్లి హృదయము పరితపించింది. తల్లి విచారమునుచూచి ట్రాట్స్కీ చిన్నతనముచేత వెళ్ళనని ఏడ్చినాడు. తండ్రి బోధచేత తప్పినదికాను. తన సోదరసోదరీలను, తల్లిని దుఃఖమయులనుగా చేసి వెళ్ళినాడు. ఊరుదాటే వరకు అతడుకూడా వెక్కి వెక్కి ఏడ్చినాడు.

కాలము సర్వాన్ని మారుస్తుంది. కొంతకాలంవరకు అతనికి బెంగగా వుండేది. తరువాత అతనిమేనమామగారియింట్లో మేనమామ
భార్య, బిడ్డలు, నర్సులు, వ
లక్కలు అతని హృదయము చు
కొనిరి.

మేనమామపేరు మోసీలిప
ష్. అతనికి ఒక ముద్రణాలయ
న్నది. దానిలో పనిచేయుట నే
కున్నాడు ట్రాట్స్కీ సరదాగా.
బాల్యంలోనే ప్రూఫ్‌రీడింగు అం
అమితానందంగావుండేది అత
చక్కగా ముద్రింపబడిన కొ
స్తకంచూచుటకు మురిసి పో
వాడు.

రాత్రులందు మెల్లిగా ఆయ
వంటలక్కవద్దకు చేరి కథలు
మనేవాడు: ఆమె తనదీనగా
వెళ్ళబోసుకొనేది.ఆమెపేరు డా

సూర్యోదయానికి పూర్వమే
చెవాడు. ఆదరాబాదరా (యింత
త్రాగి మధ్యాహ్నభోజనం జేబ
పెట్టుకొని స్కూలుకి పరుగు
గున పొయ్యేవాడు. గురువులుచె
పాఠాల్ని బహుశ్రద్ధగా వినేవా
చరిత్రలోని అనవసరపు
స్థలములు, తేదీలు పిక్కవేసి
మాస్టర్‌ను కొన్నికొన్ని సమ
ల్లో ఖరాలు కొట్టించేవాడు

అతడు చదువుకునే రోజుల
ఒకరోజున జమ్నాస్టిక్సు చేస్తు
పెద్ద నిచ్చెన ఎక్కి రెండుకా
పై మెట్లనకు తగిలించి వెన
విరగబడి చేతులు వదిలేసినాడు
చేతులతో క్రిందిమెట్టు పట్టు
కాళ్ళపట్టు వదలినాడు. దాని
దభీమని క్రిందపడ్డాడు. అప్ప

...వు తప్పి కన్నులొట్టపోయిం
...ట్లు జరిగింది.

ఒడెస్సాలోని విద్యాభ్యాసంతో
...టు కామశాస్త్రాభ్యసనంకూడా
...దలుపెట్టినాడు- అంటే ఆరోజు
...లో అతని స్నేహితుడైన కోస్ట్యా
...సుహానితో ఒకవిందుకు వెళ్ళినా
...ఆవిందులో నూతనస్నేహితు
...కలిసారు. అందులో ఒక బాలిక
...వు ఎవరిని ప్రేమించినా నాతో
...ప్పాలి సుమా' అని ఒట్టువేయిం
...కుంది. అంటే ఆమెనే ప్రేమిస్తా
...నుకుంది కాని అతడు ఆమె చెల్లె
...ప్రేమించాడు. చెప్పక తప్పింది
...దు ఆమెతో.

...స్కూల్లో డాక్టరుపరీక్ష చేసి అత
...కళ్ల జోడు పెట్టుకోమన్నాడు.
...నికి అత డెంతో సంతోషించా
...అతని గ్రామం పోయినప్పుడు
...కంటిజోడుచూసి తండ్రి తిడితే
...డ్రి చూడకండా పెట్టుకుంటూ
...దేవాడట.

అతనికి పడుకుని గట్టిగా చదవ
...అలవాటయింది ఆ బాల్యమం
...పాఠశాలలోని పాఠములను
...ర్తి చేసి పడుకుని గట్టిగా చది
...నాడు. అట్లా చదువుకోవడం అ
...కి ఆనందం. కాని మేనమామ
...ర్య చాలారాత్రి అయింది పడు
...అనేది. కాని ఆమెను బ్రతిమ
...సి ఎట్లాగో నిద్రవచ్చేవరకు చది
...నాడు.

అతడు స్కూలులో చదువు
...తుండగానే పత్రికను ఓదానిని స్థా
...పించాడు. అందులో తోడివారు
వ్రాసిన కథలను గుదిగ్రుచ్చేవాడు.
అది వ్రాతపత్రిక. ఒకసారి ట్రాట్
స్కీ ఆపత్రికలో పద్యాలు వ్రాయ
డాన్నిగూర్చి విమర్శించాడు. తనకు
తెలియకండా వ్రాసినందుకు ఆపత్రి
కను యికవ్రాయవద్దని ప్రిన్సిపా
ల్ నిలిపివేశాడు.

కొంతకాలానికి మాస్టరు వెన
కాల విద్యార్థులు గట్టిగా ఈలలు
వేసారని, దానికి కారకుడు ట్రాట్
స్కీ అనీ అతనిని స్కూలునుండి
వెడల గొట్టారు.

ట్రాట్స్కీ బాల్యంలోనే అత
నితండ్రి మిల్లులోను, పొలంమీద
పనిచేసే పనివాండ్ర దురవస్థలుచూ
సి, బీదవారినిచూసి జాలి చెందేవా
డు. ఎప్పటికైనా ఆబీదవారికి ము
క్తి చూపించాలని కంకణం కట్టు
కొన్నాడు.

1894 లో రష్యాప్రభువు మూ
డవ అలెగ్జాండరు అమరపురి చేరా
డు. ప్రజలలో బాధ్యతాయుతప్ర
భుత్వమునకై అలజడి జరిగినది
దానిలో పాల్గొన్నవారిలో ట్రాట్
స్కీ ఒకడు.

తనయుని పెడదారులను చూచి
తండ్రి కినుకచెందినాడు సామ్యవా
దముగాని బాధ్యతాయుతప్రభుత్వ
ముకాని నెలకొల్పుటకు అధమప
క్షం 300 ల ఏండ్లుపట్టుననీ, అందు
కై అతనిని ఆ ఉద్యమంలో కలుగ
జేసుకొనవద్దనీ తండ్రి బోధించాడు.
కాని అతని కండ్లముందరే అతని
తనయుడే జారు ప్రభుత్వము మంట
కలిపి సామ్యవాదప్రభుత్వమును
స్థాపించినాడు.

వలదన్నకొద్దీ అభిలాష అధిక
మైంది. భగవంతుడు అతనికి సాయ
పడినాడు.

ఒడెస్సాలో విద్య పూర్తికాగా
ఉన్నతవిద్యకై నికోలియనివ్ అను
నగరము వెళ్ళినాడు. అక్కడ అ
తడు బసచేసిన యింటి యజమాను
రాలి ఆదరణ పొందినాడు. ఆమె
తన తనయులకన్న యితనిని ప్రేమ
తో చూచేది. ఆ యింటి తోటను
కౌవులునకు పుచ్చుకొన్నవానితో
అతనికి స్నేహము కలిగినది. అత
డొక జెక్ జాతీయుడు. అతని
పేరు షిపిజోస్కీ. అతడు విప్లవ
గ్రంథములను రహస్యముగా సంపా
దించి ఆవూరిలోని యితర విప్లవకా
రులకు అందజేసేవాడు. మార్క్సు
యొక్క గ్రంథములను చదువుతుం
డేవాడు అతనితోపాటు మనకథా
నాయకుడును.

అప్పటికి ట్రాట్స్కీకి పదునేడవ
ఏడు రాజకీయములలో నిమగ్ను
డైపోయాడు. విప్లవకారులతో
స్నేహం, విప్లవగ్రంథములపఠనం.
సూచాయగా తండ్రికి తెలిసింది.
అతడు ఆనగరమునకు విత్తనములు
కొనుక్కొనుటకు వచ్చినప్పుడు కొ
డుకుని మందలింప జూచెను.

ఆరోజులలో మాస్కోనుండి
వెలువడు రుష్కియా వెడ్ మోస్టి
అను పత్రికను ఆమూలాగ్రం చదివి
అందలి ప్రధాన విషయములను
జీర్ణంచేసుకునేవాడు. తండ్రి రాజకీ
యములలో తిగులుకొనవద్దని కఠిన

ఆంధ్రభూమి



రష్యన్ నియంత స్టాలిన్

ఆంధ్రభూమి



రష్యన్ విప్లవనాయకుడు లెనిన్

ముగా చెప్పెను. అందుమీద ట్రా
ట్స్కీ తండ్రిని ధిక్కరించి అంతట
నుండి తనకు డబ్బు పంపనక్కర
లేదనీ, తనదారిని తాను పోతాననీ
అతనికి తెలియజేసెను.

తండ్రినుండి సంబంధము తెంపు
కుని ట్రాట్స్కీ ఊరిలో ఆరుగురి
తో కలసి చిన్న సంఘము నేర్పరి
చాడు. మంచిమంచి పుస్తకాలు
కొని రహస్యంగా చదువుకొనేవా
రు. వారొకపుస్తకభాండాగారము
స్థాపించారు. వారు చదివిన సిద్ధాం
తములను ఆ తోటలో పనిచేయు
కూలివానికి బోధింపసాగారు న
మూనాకి. అతడు ప్రభుత్వముచేత
నియమింపబడిన గూఢచారి అగు
టచే వారిపుస్తకభాండాగారమును
ప్రభుత్వవశము చేసెను. అది తన
ఉద్యమమునకు ఒక అపశకునమైనా
తుదకు తనకు విజయం తప్పదని ని
శ్చయించుకొన్నాడు

ఆపత్రికలోని, ఈ పత్రికలోని
విషయములను చేర్చి ఒక వ్యాస
ము వ్రాసి పత్రికకు పంపినాడు.

ఆవ్యాసము ప్రచురితం కాలే
దు. పత్రికలకు వ్యాసాలుపంపుట
అదే ప్రథమం అతనికి.

తరువాత సాంఘికదురాచార
ములను క్రోడీకరించి ఒక నాటక
మువ్రాసాడు. దానిని ప్రభుత్వపు
గూఢచారులు కనిపెట్టి ఆనాటక
మును ప్రదర్శింపకుండనే అతనిని
సహచరులతో ఖైదు చేసిరి.
ఆనాటకముయొక్క వ్రాతప్రతిని
ఒకరియింట దాచినారు. కాని వీరి
నిర్బంధన చూచి ఆప్రతిని వారు
తగులబెట్టిరి.

జైలునుండి విడుదల కాగానే
స్వగృహమునకు పోయినాడు. తం
డ్రి యితనికి లెక్కలలోగల ప్రజ్ఞ
గుర్తించి యింజనీరు పరీక్షకు చదవ
మన్నాడు. తండ్రి యింజనీరు పరీక్ష
కు చదవమనుచున్నాడు ఆత్మ వి
ప్లవవాతావరణంలో మునిగిపోవల
యునని బోధించుచున్నది. అతనికి
ఏమిన్ని పాలు పోలేదు.

ఆ అవస్థలో అతని పినతండ్రి
అతనితో ఒడెస్సాకు తీసుకు పోయి
నాడు. అతని మిల్లులో పనిచేసి
యజమానిగా తయారు కమ్మన్నా
డు. పినతండ్రి మంచి లాభమునే
పొందుచున్నాడు. కాని ఎందుకు
వస్తోందో, ఎట్లావస్తోందో చెప్ప
లేదు.

అక్కడ కార్మికులతో రహ
స్యంగా సభలుచేసి వారికి వారి
దుస్థితిని గూర్చి తెలియజెప్పేవాడు.
కొన్నాళ్ళు గడచినతరువాత నికో
లియన్‌కు తిరిగి పోయినాడు. అ
క్కడ షివిగోస్కీని కలసికొన్నాడు
ఆయూరిలోని కార్మికులను అంద
రను పోగుచేసి ముఖిన్ అనువాని
అధ్యక్షతక్రింద సమావేశం చేసా
డు. అదేవారి సామ్యవాదప్రచార
సౌధమునకు ప్రథమసోపానము.

ప్రొక్లమేషన్ బహిరంగపరప
వలసి వుండే ప్రకటనలను అతడు
అతిశ్రద్ధతో, ఓపికతో స్వహస్తం
తో వ్రాసేవాడు. ఆరోజులలో
మైపుమిషను ఉన్నట్టు వారికి తెలి
యనే తెలియదు. రాత్రింబవలు
ప్రకటనపత్రములు వ్రాసి కార్మికుల
కందచేసేవాడు. వారాలకి వారా
లు నడుంవంచకుండా పనిచేయవలసి
వచ్చేది. ఒక్కొక్క పేజీ వ్రాయ
టానికి రెండేసిగంటలు పట్టేది. ఆ
ప్రకటనములను, ఆవ్యాసములను
చూచి కార్మికులు ఆవ్రాసినవా
డెవడో విచిత్రవ్యక్తి అయివుంటా
డని అనుకునేవారు.

మొదట ప్రకటనములను హెక్
టోగ్రాఫ్ మీద రాత్రులు ముద్రిం
చేవాడు. ఆముద్రణ రాత్రులందు
చీకటి కొట్టులో జరిగేది. ఆయింటి
గుమ్మంలో ఒకడు కాపుండేవాడు.
గదిలో ఒకస్టవ్, కిరసనాయలు
బుడ్డి, అగ్గిపెట్టె సిద్ధముగా వుండేవి.
ప్రభుత్వగూఢచారులవల్ల ఏదైనా
ప్రమాదం సంభవిస్తే ఆకాగితము
లను తగులబెట్టుటకు. పోలీసు వారు
వీరికన్నా తెలివికలవారుకారు. కా
గా వీరిపని నిరాఘాటంగా సాగింది.
కొంతకాలం గడిచాక తమకార్యా
లయమును ఒక గ్రుడ్డివాని యిం
టికి మార్చారు. వానితో యిట్లా
అన్నారు. 'ప్రమాదంచేత పట్టు
పడి జైలులోపడ్డా పడకపోయినా
గ్రుడ్డివానికి అంతా సమానమే
కదా.'

రాత్రులందు పనిచేసేవారు.
రహస్యంగా కాగితం, యింకు మొ
దలైన సామానులు రాత్రులే ఆ
యింట జేర్చేవారు. తమ సంఘాన్ని
సౌత్ రష్యన్ లేబర్ యూనియ

అని పిలచేవారు.

1898 లో జనవరి 28-వ తేదీని రహస్యంగా ఆసంఘసమావేశ మయింది. కాని ప్రభుత్వపు దృష్టికి గురి అయింది. కాగా దాని సభ్యులు మాస్కోలోని జైలు అలంకరించారు.

అదే సంవత్సరం మార్చి 1-వ తేదీని మిన్‌స్క్‌లో రష్యా సోషియల్ డిమాక్రేటిక్ పార్టీ ప్రథమ సమావేశమైనది. ఆపార్టీనికూడా జారుప్రభుత్వం అరెస్టుచేసింది.

సభ్యులపైనున్న నేరములను విచారణచేసి ప్రభుత్వము సంఘనాయకునికి దేశాంతరశిక్ష విధించింది.

ట్రాట్‌స్కీ మాస్కో జైలునందున్నతరినే లెనెన్ మహాశయుని ప్రచారమునుగూర్చి విన్నాడు. అతని పుస్తకములను చదివినాడు. ప్రజాసమూహముయొక్క బలముమును ఎంతటి విపవాయువులైనా నాశనము చేయలేవని ట్రాట్‌స్కీ సిద్ధాంతము.

ట్రాట్‌స్కీని సైబీరియాలోని లెనా జిల్లాకు పంపిరి. అక్కడ బ్రతుకు దుర్భరమైనది. ఆరోజులలో లెనెన్ వ్రాసిన What is to be done (కర్తవ్యమేమి?) అను గ్రంథము చదివినాడు. కాగా అతడు చేయవలసినది చాలా యున్నదని తెలుసుకొన్నాడు. ఆ నిర్జనప్రదేశములో తగిన అంగబలము చాలదని తప్పించుకొన ప్రయత్నములు చేసినాడు.

ఇతనికి సహచరురాలును, స్వామిభక్తిధురంధరురాలును అయిన Alcxandra Lvoona అను యువతి సహాయమున దొంగపాస్‌పోర్టు సంపాదించి తప్పించుకొన్నాడు. ఆపాస్‌పోర్టులో యాధాలాభంగా వ్రాసిన ట్రాట్‌స్కీ నామమే నేటికిని చిరస్థాయి అయిపోయింది.

ఆతప్పించుకొని పోయేసమయంలో ఒకరాత్రి దాగుకొనవలసి వచ్చింది. కాగా ఒక స్నేహితుని ద్వారా యింకొకని యింట్లో తాళంవేసివుంటే కిటికీగుండా లోపల ప్రవేశించాడు. ఆయజమాని ఆ రాత్రే వచ్చాడు. ప్రక్కమీద పడుకునివున్న ట్రాట్‌స్కీని చూసి నిర్ఘాంతపోయాడు. లైటు వెలుతురుకి మెళుకువవచ్చి కంగారుతో 'ఎవరు నీవని' ఆ యజమానుని బెదిరించాడు ట్రాట్‌స్కీ. ఇదియంతా ఆ యజమానుని స్నేహితుడు చేసిన హేళనగా భావించి ఆయిల్లు తనదని చెప్పుకున్నాడు ఇంటివాడు.

ఆమరుచటిరోజున ట్రాట్‌స్కీని ఆయింట ప్రవేశపెట్టిన స్నేహితుడు వచ్చి ట్రాట్‌స్కీని గూర్చి వానికి విశదపరచాడు

తెల్లవారినతరువాత కొంత మంది యుక్రేనియన్ రైతులతో కలసి సరిహద్దు ప్రాంతములోని పొలములో గడిపినాడా రోజు, ఆరోజు అతనికి ఆహారము పుచ్చకాయలు.

ఆరోజురాత్రి విధి అతనికి తోడ్పాటుగా నున్నదా యన్నట్లు ప్రచండామారుతంతో గాలివాన బయలుదేరినది. ఆవానా, వంగుడిలో పడుతూ లేస్తూ ఒకని భుజాలపైన ఎక్కి సరిహద్దుదాటి ఆస్ట్రియాలోనిబ్రాడే చేరినాడు.

అక్కడనుండి దగ్గరగానున్న రైలుస్టేషనుకు బండి కట్టించుకున్నాడు. కర్మవశాత్తు ఆబండి బోల్తా కొట్టింది. ఆ జారేబురదలో తుదకు ఎట్లాఅయితే నానా అవస్తపడి వియన్నా జేరినాడు.

అక్కడ ఒక పత్రికాధిపతి యింట తలదాచుకున్నాడు.

తరువాత లెనెన్ లండనులో 'Iskra' (విస్ఫులింగ) మను పత్రిక నడుపుచున్నాడని తెలిసికొని 1902 లో అతనిని కలిసికొన లండను పోయెను.

లండనునుండి వెలువడు 'Iskra' కు సంపాదకులలో ఒకడుగా నియమింప బడ్డాడు. దరిమిలాను దాని కార్యాలయమును జనీవాకు మార్పించినాడు.

1903 లో బ్రసెల్సులో ఒక బొచ్చుకొట్టులో జోరీగలరొదలో జరిగిన పార్టీ కాంగ్రెసులో సభ్యులకు కొన్ని భేదాభిప్రాయాలు కలిగినవి: బోల్షివిక్కులని- మేనషివిక్కులని రెండు చీలికలైనవి.

ట్రాట్‌స్కీ మొదటలో మెనషివి నాయకుడగు మేటోవాతో కలసినాడు. లెనెన్ వానిని తనపక్షము మార్చుమని కొందరి స్త్రీలను కూడా పంపినాడు. కాని అతడు చాలా దృఢసంకల్పు డగుటవల్ల అతని ప్రయత్నములు ఫలించలేదు.

కొంతకాలం గడచిన వెనుక ట్రాట్స్కీ మెనషవిక్కులను విడనాడి స్వతంత్రముగా ఒకపార్టీని నడిపినాడు.

1905 జనవరిలో తిరిగి రష్యా ప్రవేశించినాడు. అతని రెండవ భార్య నెటాలియా ఇవానో సెడోవా అను ఆమె అతనికన్న ముందుగా దేశములో ప్రవేశించి అతనిని దాచుటకు తగినఏర్పాట్లు గావించింది.

అతడు మొదట కేవ్ నగరము చేరాడు. అక్కడ ఒక లాయరు యింట బసచేశాడు. తనసీడ చూసుకొని భయపడేవాడు ఆలాయరు. తరువాత కంటికి జబ్బులేనిదే జబ్బుగా నున్నట్టు కళ్ళహాస్పిటల్ లో చేరాడు. ట్రాట్స్కీని డాక్టరు ఏదో పెద్ద ఆపరేషను చేసేటట్టు హడావిడిచేసి తలుపులువేసుకొని అతనితో రహస్యపు ముచ్చటలాడేవాడు.

అదే సంవత్సరములో కార్మికకర్షకులు జనవరి 22 వ తేదీ ఆదివారంనాడు రాజభవనం దగ్గర తండోపతండములుగా చేరి తమ కష్టములను విన్నవించుకొన బోయిరి. కాని ఆకటికి రాజు వారినందరను కసాయివానివలె చిత్రవధలు చేయించాడు.

దానితో అక్టోబరు మాసము నాటికి విప్లవం మరింప తీవ్రరూపం పొందింది. కాని నాయకులందరు పట్టుబడినారు.

ట్రాట్స్కీని దేశాంతరం పంపినారు. ఈసారి ఆర్కిటిక్ సర్కిల్ సమీపమండలి ఒబ్డోర్సక్ గ్రామం పంపారు. ఆట్రిప్ లో అతనికి ఒకేజతజోళ్లు. అందులో ఒకజోడులో బంగారపు నాణెములను దాచుకుని ప్రయాణము చేసినాడు.

అతడు, అతని భార్య, యిద్దరి పిల్లలతో తప్పించుకొని వియన్నాలో మకాంపెట్టాడు. అక్కడ అతడువుండగా అతనితల్లి, తండ్రి, ప్రధమభార్య కూతురు మొదలైనవారు వచ్చి చూచి పోయేవారు. మొదట పెండ్లి అతడు ఒడెస్సాలో చదువుకొనే కాలంలోనే అయినది. అతనితల్లి అతడు వియన్నాలో వుండగానే అనగా 1910 లో ప్రమాదమైన జబ్బువల్ల పరమపదించింది. అతని వియన్నాజీవితము దరిద్రదేవతకు స్థానమైంది కథలువ్రాసి ధనము సంపాదించడానికి తీరికలేక పోయింది. భార్య ఎంతక్లుప్తంగా వాడినా సంసారం సాగేదికాదు. యిద్దరు పిల్లలను పెంచుట దుర్లభమైంది. అభిమానంకొద్దీ కొనుక్కొన్న మంచి పుస్తకాలను కూడా తిరిగి అమ్ముకోవలసి వచ్చేది. యింటి అద్దె యిచ్చుకోలేక సామానులు వేలంవేయించుకోవలసి వచ్చేది.

ఇన్ని బాధలుపడి స్నేహితుల సహాయమున జీవనము గడుపుచున్నా అక్కడ ఉండటానికే నోచుకోలేదు. జర్మనీనుండి ఫ్రాంన్సు, ఫ్రాంన్సునుండి స్పెయిన్ తరుమబడినాడు స్పెయినులో కారాగారమున బద్ధుడైయుండవలసి వచ్చింది. జైలులోకూడా తేడాలున్నందుకు ఆజైలుచూచి పొట్ట పగిలే
టట్లు నవ్వేడు. అందులో మం
రకమే తానున్నదనియు, అది మ
హాఘోరంగా నున్నందుకు పరితపి
చాడు. తరువాత చిక్కులకులో
తుదకు మాడ్రిడ్ లో అతని భార్య
అతనిని కలసికొన్నది. స్పెయిన
విడిచిపొమ్మని ఆజ్ఞాపించారు.

కాగా అతడు సకుటుంబంగ
ఎక్కడా తావులేక న్యూయార్కు
పోయాడు. అక్కడ తోడుతో
తొ్రశకున మన్నట్లు అతడు ఒక
యింటికి అడ్వాన్సుయిస్తే అ
పట్టుకు ఉరాయించాడు ఆయింట
కావలివాడైన నీగ్రో. అక్కడ అ
తని ప్రధానకర్తవ్యము తనసిద్ధాం
తములను పత్రికలద్వారా తెలు
పుటే.

1914 లో జరిగిన ప్రపంచమహా
యుద్ధములో రష్యా పాల్గొనకూడ
దని ధైర్యముగా వాదించినాడు.
తుదకు అందులో నెగ్గినాడు. అత
డు తిరిగి 1917 లో రష్యాకు పయ
నమైనాడు. దారిలో ఇంగ్లీషువారు
అతనిని ఆపిరి. కాని రష్యాకార్మి
కుల హుకుంచేత అతనిని విడిచిరి.

1917 లో రష్యాలో పెద్ద విప్ల
వం జరిగినది. అందులో ట్రాట్స్కీ
సర్వసైన్యాధిపతిత్వం సంపాదిం
చాడు. లెనెన్ కు కుడిభుజమైనాడు.

1919 నుండి 23 వ సంవత్సరము
వరకు రెడ్ ఆర్మీకి కమీషనర్ గా వు
న్నాడు. నాటినుండియు స్టాలిన్ కు
యితనికి భేదాభిప్రాయములు వచ్చి
నవి. కాగా సెంట్రల్ కమిటీకి సె
క్రెటరీగానున్న స్టాలిన్ ట్రాట్స్కీని

ఏటులైనా తొలగించాలని అనేక కుట్రలు పన్నసాగాడు. కాని లెనెన్ బ్రతికియున్నంతకాలము అతని స్పర్థను బయటకు రానిచ్చాడు కాదు.

1924 లో లెనెన్ చనిపోయాడు. పోయేటప్పటికి ట్రాట్‌స్కీ అతనిదగ్గర లేడు. పోనీ పోయినాడని తెలిసికూడా మాస్కోకు వచ్చి అధికారమును ఆక్రమించక జాప్యము చేసినాడు.

పదవికై ప్రాకులాడే స్టాలిన్ వెంటనే లెనెన్ భార్యను బెదిరించి అతడు వ్రాసిన వీలుపుచ్చుకున్నాడు. వీలును ప్రజలకు చూపితను అధికారము ధర్మమార్గమున పొందుదుమని ట్రాట్‌స్కీ యోచించాడు. కాని ట్రాట్‌స్కీకి తరుణము మించిపోయినది. స్టాలిన్ ఆవీలును ధ్వంసముచేసి ట్రాట్‌స్కీని సైన్యశాఖామాత్యపదవినుండి తొలగించాడు. అప్పటికి సైనికులలో ట్రాట్‌స్కీపై అభిమానముపోలేదు. అతని అనుజ్ఞకై చూచినారు. దేశములో తిరిగి అశాంతి తాండవమాడునని భీతిచే తనపదవీవ్యామోహమును త్యాగముచేసాడు ట్రాట్‌స్కీ.

అతనిని పదవినుండి తొలగించుటయేకాక పార్టీనుండి అతనిని, అతని స్నేహితులనుకూడా తొలగించాడు స్టాలిన్. సైనికులలో అతని అభిమానులను బయటకు సాగనంపాడు.

స్టాలిన్ కోపము అంతటితో పోలేదు. అతనిని హతమార్చవలెనని యత్నముచేసినాడు.

పత్రికలలో అతనినిగూర్చి వ్యతిరేకభావములను ప్రచురింపసాగిరి. 1927 అక్టోబరులో లెనెగార్డులో జరిగిన సభలయందు, తరువాత మాస్కోలో జరిగిన సభలయందు అతనిపై వ్యతిరేకప్రచారము సాగింది.

మాస్కోలో కొందరు విప్లవకారులు స్టాలిన్ ఉద్బోధచే ట్రాట్‌స్కీ కారుపై ఉరికిరి. ఒకడు గొడ్డలితో ప్రత్యక్షమైనాడు. కాని విధి ఎందుకో ఆనాటితో వానిజీవితము అంతముకావింపలేదు.

డిసెంబరులో జరిగిన పదునైదవ కాంగ్రెసులో ట్రాట్‌స్కీని, వాని అనుచరులను పూర్తిగా పార్టీనుండి తొలగించాడు స్టాలిన్. వారినందరిని పోలీసులకు వప్పగించిరి. విప్లవమునకు శత్రువులుగా పరిగణించిరి.

అతనిని మధ్యఏషియాకు తరిమివేసిరి. ఆ పంపేసమయంలో అతడు కదులుటకు నిరాకరించెను. అందుచేత అతనికి జోడు బలవంతమీాద తొడిగి, కోటు జబరదస్తిచేసి తొడిగి నాయం పట్టి కారులో పడేసినారు. ప్రజలకు తెలిస్తే సమ్మెలు జరుగునని, స్టాలిన్ యిది అంతా రహస్యంగానే జరిపించెను. ఆదూరదేశంలోనుండి కూడా అతని అనుచరులకు సలహాలిచ్చేవాడు. అతని పేరట వ్రాసినఉత్తరములను ధ్వంసం చేయమని పోస్టల్ అధికారులకు స్టాలిన్ హుకుంజారీచేశాడు. దానితో అతనికి కాళ్లు విరిగినట్లైనది.

1928 డిసెంబరులో అతనికి ఒక అల్‌టిమేటం పంపారు. రాజకీయములలో జోక్యము మానుకోవలసినదనియు, లేనిచో దూరదేశము పోవలసినదనియు రెండుషరతులు. దానికి సమాధానమీాయ నిరాకరించెను.

తుదకు 1929 ఫిబ్రవరి 21-వ తేదీని అతనిని సకుటుంబంగా టర్కీ రాజ్యమందలి కాన్‌స్టాంటినోపిల్‌కు పంపివేసిరి.

అక్కడనుండి అతడు జర్మనీ, ఫ్రాన్సు మొదలగు దేశాలుతిరిగినాడు అంతలో అతనిచిన్న కుమారుడు చనిపోయినాడు. అతనిని చంపుటకు కుట్రలుజరుగుచున్నవి. అతని జీవితము యిట్లు భయానకమైనందుకు వగచుచు నేడు మెక్సికోలో బందోబస్తుచేసిన గృహమున నివశించుచున్నాడు. అరచేత ప్రాణములు పట్టుకొని, అతనిభార్య పిల్లవాని మరణముచేత కృశించి జీర్ణించిపోవుచున్నది.

దేశసౌభాగ్యమునకై త్యాగముచేసి తుదకు స్వేచ్ఛగా ప్రాణవాయువు పీల్చుకొనుటకైనా నోచుకొనక పోయినాడే! ఇదేనా సామ్యవాదము? రష్యాలో తాండవించునది సామ్యవాదముకాదు. స్టాలిన్ యినుపగొడ్డలి. ఆగొడ్డలికి భీతిచెందే ప్రజలు క్రుగ్గిపోతున్నారు. లెక్కలేనన్నిహత్యలు జరుగుచున్నాయి. సహనభావముతో కూడిన సామ్యవాదమేఐతే నేటికి ప్రపంచమున అలుముకొనక పోయినదా?

మీరు వ్యాసకర్తలూ, గ్రంథకర్తలూ కాదలచుకొన్నట్లు అయితే

ముద్రణాన్ని గురించి

ఈ వ్యాసంలో చేయబడ్డ సూచనలు
ముఖ్యంగా గమనించాలి.

వెలువడే పుస్తకం
ప్రకటింపబడే పత్రికా
అద్భుతంగా తయారవాలంటే—

రచయిత:
సాహిత్యప్రవీణ బులుసు వెంకటరమణయ్య

ముద్రణానికి వున్న ప్రాముఖ్యం ప్రస్తుతకాలంలో అందరూ ఎరిగినదే. విద్యాగంధం ఏమాత్రమేనా ఉన్నవారు ఏదేనా పుస్తకాన్ని చేతబుచ్చుకోక మానరు; కాకుంటే పత్రికనన్నా చదవక విడవరు. వాటి ప్రకటనానికి మూలాధారం ముద్రణే కాదూ?

ఒక పుస్తకంగాని, పత్రికగాని అచ్చువెయ్యడం సామాన్యమైనపని కాదు. అచ్చుపడడం ఎంత కష్టమో ఎరక్కబజార్లో కొనుక్కునేవాళ్ళకి దాని సంగతేం తెలుస్తుంది? 'ఏముందీ? కాగితాలకట్టలు ముందుంచుకుని, అక్షరాలు కూర్చి, యింత సిరా పూసి, మిషనుకి అందిస్తే అచ్చు అయిపోతుందని అవలీలగా కబుర్లు చెప్పేస్తారు వారు. ప్రెస్సులో వుండేవారికే తెలియాలి అక్కడ పడే పాట్లన్నీని.

ఒక పుస్తకంగాని, పత్రికగాని తప్పులు లేకుండా చక్కగా అచ్చుపడాలంటే దానికి లేఖకునియొక్కయూ, ముద్రణోద్యోగులయొక్కయూ సహకారం వుండాలి. ఎవరి బాధ్యతలని వారు సరీగా గుర్తించి ఆరీతిగా నడుచుకోవాలి. మనదేశంలో అలాంటి సహకారమూ, బాధ్యతలని గుర్తించడమూ లేకపోవడం వల్లనే పుస్తకాలూ, పత్రికలూ తప్పులతో వెలువడుతున్నాయి. తక్కినవాటి సంగతి మనకెందుకు? తెలుగులోమాత్రం నేటివరకూ వెలువడిన ఒక పుస్తకమేనా తప్పులు లేక వెలువడలేదనడం అతిశయోక్తి కాదు; పత్రికలసంగతి చెప్పనే అక్కర్లేదు.

తెలుగుపుస్తకాలూ, తెలుగు పత్రికలూ తప్పులతో నిండి వుండడానికి మొదటి బాధ్యులు లేఖకులు. చాలామంది వ్రాతగాళ్ళకి అచ్చుపద్ధతి యేమిన్నీ తెలియనట్టు వారి వారి వ్రాతలు తెలుపుతాయి. లేఖకులతర్వాతి బాధ్యత ముద్రాపకులది. తెలుగుప్రెస్సుల్లో పనిచేస్తూ వున్నవారు చాలామంది నిరక్షరాస్యుల
కంపాజిటర్లు చాలామంది అక్షరం పోలి
ని అనుసరించి అచ్చుకూరుస్తూ వుంటార

లేఖకులు—

చాలామంది గ్రంథకర్తలూ, వ్యా
కర్తలూ సొంతంగా రాయక పైవాళ్
చెప్పి, వాళ్ళచేత రాయిస్తూ అవే పం
తారు. చాలామంది వ్రాయసకాడు ఏ
రాశాడో చూడకుండా ఆపాళాన్నే
న్ని అచ్చుకు పంపిస్తారు. ఆ రాసి
కూడా అరఠావు సైజులో రెండువైపు
గొలుసుకత్తులో (పెనిసిలుతో రాసేవా
కూడా లేకపోలేదు లెండి!) రాస్తారు.

పయిరీతి వ్రాతలలో స్పేసింగు-అం
పదానికీ, పదానికీ మధ్య విడవవల
ఖాళీస్థలాన్ని మార్కుచెయ్యడానికి
ఫ్రూఫ్‌రీడర్లు (అచ్చుచిత్తు చదివే ముద్రా
లయపండితులు) ఎంతో శ్రమపడతా
అలాంటి పొడుగుపాటి కాగితా
కేసులమీద (సీసపు అక్షరములు ని
వున్న అరలమీద) పెట్టుకుని అ
కూర్చే కంపాజిటర్లు చాలా శ్రమ
తారు. ఏమంటారా? పెద్దసైజు కాగి
చాలా అరలని ఆక్రమిస్తుంది. ద
క్రింద అరలలోని అక్షరాలు కావ
నప్పుడు దాన్ని దూరంగా జరపవ
వుంటుంది. ఇలా ఆ కాగితాన్ని జర
కోడానికీ, మళ్ళీ ఏముందో చూడడా
దగ్గిర తెచ్చుకోడానికీ కొంత కా
వ్యర్థంఅవుతుంది. అలా జరపడం, దగ్గి
తేవడం నిముషానికి ఒకమారన్నా
సర ముంటుంది, పెద్దకాగితాలవి
వ్రాత ఉంటే. చిన్నసైజుకాగితా
అంత బాధ వుండదు.

కేసుమీద కాగితం పెడితే దానికి రెండోపక్క ఎక్కువ మసి అంటుకుంటుంది. అంచేత రెండోపక్క ఎప్పుడూ రాయకూడదు అచ్చుకు పంపే కాపీలో మాత్రం.

కాబట్టి లేఖకులు యీ క్రింది విషయాలు గమనించాలి—

౧. వ్యాసం రాస్తే ఫుల్‌స్కేపు క్రా సైజుకంటె ఎక్కువసైజు కాగితం వాడకూడదు; గ్రంథం అయితే ఫుల్‌స్కేపు ౧/౪ కంటే పెద్దసైజు వాడకూడదు. మొత్తంమీద పావుటావుకంటే ఎక్కువసైజు వాడితే కంపాజిటర్లకు శ్రమా, టైము వేస్టున్నూ.

౨. వ్రాతలోని అక్షరాలు విడివిడిగా చిన్నపిల్లలుకూడా చదవగలిగేటట్టు ఉండాలి. దస్తూరీ బాగులేకపోయినా ఫరవాలేదు. అచ్చుకాపీ మంచిదస్తూరీకలిగి ఉండాలని కొందరి భ్రాంతి. అచ్చయేది విషయం కాని, దస్తూరీ కాదు.

3. వ్రాసే విషయం కాగితానికి ఒకపక్కే వుండాలి.

౪. విషయాన్ని సిరాతోనే రాయాలి; పెన్సిలు ఎంతమాత్రమూ వుపయోగించకూడదు. ఆ సిరావ్రాత కూడా దిద్దుబాట్లు లేకుండా వుండాలి. ఒకవేళ రాతలో తప్పు పడినప్పుడు దానిని కొట్టివేసి మరో లైను ప్రారంభించవచ్చును; దిద్దుడు మంచిపని కాదు.

౫. కొశ్చినుమార్కూ, కోటేషనూ, సెమికోలనూ, కామా, ఫుల్‌స్టాపూ, డేష్ మొదలయినవాటిని బాగా గమనించి మార్కులు సరీగా పడవలసినచోట్ల పడ్డాయో, లేదో చూచుకోవాలి. లేకపోతే అర్థాలూ, ఆశయాలూ తారుమారయిపోతాయి.

౬. చాలామంది రచయితలు మొదట రాసిత్తూ, తరవాత పోస్తూ రాయక మొదటి కాపీనే అచ్చుకు పంపివేస్తారు. కొందరి రాతలలో తప్పు లుండవని వారి ధైర్యం. అయినా ఎలాటివారికిన్నీ వ్రాతలో తప్పులు రావడం సహజం. ఒకసారి రాసినది మరోసారి రాస్తే తెలిసినతప్పులు కొన్ని సర్దుకుపోతాయి. అదీగాక రెండోసారి రాసినది కొంత జిగీ, బిగువూ కలిగి కొన్ని కొత్తభావాలని చేర్చుకుంటుంది. అంచేత అందరూ రఫ్ కాపీ, ఫెయిరు కాపీ అని రెండు కాపీలని ఏర్పరుచుకొని ఫెయిరుకాపీని రెండుసార్లు చదివి చూసుకుని మరీ అచ్చుకు పంపడం మంచిది.

స్పేసింగు—

లేఖకులు అన్నిటికన్నా ముఖ్యంగా గమనించవలసినది స్పేసింగు; పదానికీ, పదానికీమధ్య కొంత జాగా విడవకపోతే పాఠకుడికి ఎక్కడ నిలపడమో తెలియదు. స్పేసింగునిబట్టే పాఠకుడికి కొంత విషయం అవగాహన అయిపోవాలి. అది తారుమారయితే 'రామునితోక పివరుండిట్లనియె, రథం బుడిగ్గ' అనే రీతిగా అర్థమయే స్వల్పవిషయాలుకూడా అర్థం కాకపోతాయి.

ఇంగ్లీషులో ఈ యిబ్బంది లేదు. మొదట్నించీ పదానికీ, పదానికీ మధ్య కొంత ఖాళీజాగా విడిచేటట్టు రాయడం స్కూళ్ళల్లో బోధిస్తారు. తెలుగు, సంస్కృతాదులలాగ అందులో సమాస పదాలూ లేవు; తెలుగులో పదం, పదం కలిసిపోకుండా రాయడం నూటికి తొంభైతొమ్మందుగురికి అలవాటు లేదు. ఇక స్పేసింగు మార్కుచేయడాన్నిగురించి చెప్పనే అక్కర్లేదు. అలా మార్కుచేసేవారు నూటికి ఒకరైనా ఉంటారో ఉండరో!

'స్పేసింగుని అచ్చాఫీసులోని వాళ్ళే మార్కుచేస్తారు, మనకెందుకా శ్రమ' అని కొందరు వ్యాసకర్తలూ, గ్రంథకర్తలూ తలచవచ్చు. అలా బద్ధకిస్తే తమకే నష్టం. కొన్ని వాక్యాలు చాలా విధాల పదవిభజనం చెయ్యడానికి వీలుగా వుంటాయి. అప్పుడు గ్రంథ (వ్యాస) కర్త అభిప్రాయబడినది ఏదో ప్రూఫురీడర్లకి తెలియడమెల్లా? అంచేత వారు వారికి సబబని తోచినట్లు మార్కుచేస్తారు. అలాగే అచ్చవుతుంది. అది గ్రంథ (వ్యాస)కర్త అనుకున్నదానికి భిన్నమైన, అర్థం తెలపవచ్చు. దానికి బాధ్యులు ఎవరూ?

మన తెలుగుపుస్తకాల్లో చాలామట్టుకు స్పేసింగు తారుమారవడంవల్ల కలిగే లోపాలే కనబడతాయి. అందులో అక్కరలేని స్పేసింగులకి కొన్ని ఉదాహరణాలు గమనించండి—

'రారు గదా! అగును గదా!'
'వచ్చె నఁట! ఉన్నా రఁట!'
'రక్షించుఁ గావుత! రక్షించుఁ గాక!'
'లేవు సుఁడీ! రావలె సుమీ!'
'చేసిన దే! వాఁడె కా.'

ఇలాంటి వెన్నో వున్నాయి. పయి రీతిగల చోటులలో స్పేసింగు అవసరం లేదు. లేకపోయినా చాలామంది స్పేసింగు మార్కుచెసి, అలాగే అచ్చువేస్తారు. పయివన్నీ రెండేసి పదాలు కావు, ఒకే పదం అని తెలుసుకుంటే స్పేసింగు అక్కర్లేదనే సంగతి తెలుస్తుంది.

రెండేసి పదా లున్నచోట్లకూడా

తప్పకుండా వాటిమధ్య ఖాళీ వుంచాలనే అభిప్రాయ పడకూడదు. కొన్ని సర్వనామాలు విరవకుండా వుంటేనే ఇంపుగా వినబడతాయి. అలాటిచోట విరవకపోయినా ఏమీ ప్రమాదమూ లేదు.

ఉదా. 'అ దేమన.' దీన్ని 'అదేమన' అని వేరుచెయ్యకుండా వుంచితేనే బాగా వుంటుంది.

చాలాపుస్తకాలలో ప్రకృతి, ప్రత్యయాలు రెండింటిమధ్యా ఖాళీ ఉంచబడుతున్నది. అది కూడదు. 'రామునిచేత' అనడానికి 'రాముని చేత' అనీ, 'చేయఁగలఁడు' అనేచోట 'చేయఁ గలఁడు' అనీ ఈ రీతిగా ఖాళీ వుంచడం అనవసరం. మనం ప్రాతిపదికని వోమాటూ, ప్రత్యయాన్ని వోమాటూ నిలిపి చదువుతున్నామా? లేదా!

స్పేసింగు మార్కు చేసినప్పుడు ఉద్దేశ్య, విధేయభావాన్ని బాగా పాటించాలి.. ఏవిషయం విధింపబడుతుందో దాన్ని తెలిపే పదం మరొకదాన్ని అంటుకోకుండా ప్రత్యేకంగానే వుండాలి. 'ఆ కారణంచేత' అనేదాన్ని 'ఆకారణంచేత' అని కలిపి ఉంచకూడదు. ఆరీతినే 'నే చెప్పినది, ఇట్లొకేరీతి, అందసమానసౌందర్యరాశి, అట చని కాంచె, ఏ యే దేశములు, ఆ యా చోటులు' మొదలైనవాటిని గ్రహించాలి.

సమాసపదాలని విరవడం అనవసరం. కొన్ని సమాసాలు కొండవీటి చేంతాడులాగు దీర్ఘంగా వుంటేమాత్రం వాటికి స్పేసింగు అవసరమే. అలాటిచోట్ల గుక్క విడవవలసినచోట్లలలో స్పేసింగు కావాలి. అట్టి స్పేసింగులవల్ల అర్థం కూడా కొంత సుగమం అవుతుంది.

స్పేసింగు మార్కు చెయ్యడం సులభమైనపని కాదు. దానికి ప్రత్యేకానుభవం కావాలి. దాన్ని వ్యాస (గ్రంథ) కర్తలే కాకుండా ముద్రణాలయాలవారూ జాగ్రత్తతో గమనించాలి. ప్రత్యేకకళ అయిన ప్రూఫురీడింగులో స్పేస్‌మార్కింగు గమనించడం ప్రధానమైనది.

ముద్రాపకులు

పత్రికగానీ, పుస్తకంగానీ దానిలోని విషయానికిముందు ఆకారమే హృదయాన్ని ఆకర్షించుతుంది.

విషయం గ్రహింపతగ్గది ఉన్నా కొన్నిపుస్తకాలూ, పత్రికలూ ఆకారాన్ని బట్టి ఆకర్షణీయంగా వుండటం లేదు.

ఇంగ్లీషు మొదలైన విదేశభాషా పుస్తకాల ఆకృతి, గెటప్పూ ముద్దుల మూటగడుతూ ఇరవైనాలుగ్గంటలూ దగ్గిరే వుంచుకోవాలని బుద్ధి కలిగిస్తాయి. ఆ భాష రాకపోయినా సరే కొనితీరాలనే నిశ్చయాన్ని పుట్టిస్తాయి. అంచేతే అవి వేలకు వేలూ అమ్ముడయిపోతాయి.

అలాంటిపుస్తకాలు తెనుగులో ఎన్ని వుంటాయి?

ఇంగ్లీషులో ఉల్లిపొరకాగితంమీద రెండుపక్కలా అచ్చుకొడతారు. అచ్చయినా ఎంత అందం! ఒకవేపున్న అచ్చు మరోవేపుకి కనబడదు. మన ప్రెస్సులో దళసరికాగితాలమీద అచ్చువేసినా దిగువపేజలోని అచ్చు మీదిపేజకి స్పష్టంగా కనబడుతూనే వుంటుంది.

ముద్రణంలో రోజుకు రోజూ నూతనత కనబడుతూ వుంటుంది, ఆ పుస్తకాలలో. విషయాన్నీ, ప్రాధాన్యాన్నీ, సందర్భాన్నీబట్టి టైపు మారుతూ వుండాలి. ప్రతీపేజీలోనూ, భాగమునూ, గ్రంథనామమునూ తెలియజేసేటప్పుడు గ్రంథానికి ఉపయోగించే టైపుకు వేరయి ఉండాలి. పేజీల నెంబరు పేలకు మీదిభాగంలోనే వుంటే అందం వుంటుంది. క్రిందిభాగంలో వెయ్య రిక వుంటే చివరలనికాక మధ్యను వెయ్యడం మంచిది.

ఒక పుస్తకం అచ్చుపడ్డాదంటే తయారవడానికి మొత్తంమీద తొమ్మి ప్రూఫులు కావాలి. అవి ప్రత్యేకవ్య లచే ప్రత్యేకంగా దిద్దబడా ఇంగ్లీ ప్రెస్సులలో పద్ధతి యిదీ. తెలుగు స్సులలో అయిదు ప్రూఫులేనా వస్తు యని చెప్పలేము. అన్నీ ఒకరిచేతిమీద దిద్దబడతాయి. దానివల్ల లాభం తక్కు అధమం మూడుచేతులమీదన్నా ప్రూ లు దిద్దబడాలి. అలాచేస్తే గ్రంథంగా పత్రికగాని తప్పులులేకుండా అవు తుంది.

పయి పద్ధతులన్నీ బాగా సాగి యంటే వెలువడే పుస్తకం, ప్రకటి బడే పత్రికా అద్భుతంగా తయారవు యి. దానికి లేఖకుడూ, ప్రూఫురీడరు కంపొజిటరూ, ఫోర్మేనూ, యంత్రమూ కాగితమూ, ప్రొప్రయిటరూ అం సహకారమూ కావాలి.

మంచిమిషను కొని, కావలసిన టైపులు మార్చి, మొక్కవోయినవా ఉపయోగించకుండా వుండడం, తగిన ఉద్యోగులను తగినట్లు పోషించడమూ ప్రొప్రయిటరుపని. అలాచేస్తే ఉద్యోగు తగినపని అప్పచెప్పగలరు. అలా క దిట్టాలున్నపుడు ఒకసారి సంగతిని గిన గ్రంథ (వ్యాస)కర్త రెండో తన యోగ్యతని గుర్తింపకపోడు,

ఆధునికాంధ్ర వాఙ్మయమున వెలసిన కావ్యములందు సౌందరనందము.

ఆధునికాంధ్రవాఙ్మయము

రచ
చిరుమామిళ్ల శివరావు

నేను తెలుగునాట వెలసిన కొలది యుత్తమ కావ్యములలో పింగళి లక్ష్మీకాంతము, కాటూరి వెంకటేశ్వరరావుగారల సౌందరనంద మొకటి. ఈ కావ్యమునం దొక సందేశమున్నది, కొన్ని రసోదంచితములగు సర్గము లీకావ్యమున గలవు. ఈకావ్యము కళామయము, సంఘాభ్యుదయమును సాధించుటకై ఇది యుద్దిష్టమైనది.

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులు బుద్ధ చరిత్రమునకు కర్తలు. వారిశిష్యులగు పింగళి లక్ష్మీకాంతముగారు, కాటూరి వేంకటేశ్వర రావుగారును బుద్ధునిశిష్యుడగు నందునిచరిత్రమునకు (సౌందరనందమునకు) కర్తలు. చక్కని భావములు, భావమును విశదముగ ప్రదర్శింప సమర్థమైన ధారాశుద్ధిగల కవిత్వము, కవిత్వమున కనువగు కథావస్తువు ఈగ్రంథమునకు వన్నె గూర్చినవి.

ప్రథమసర్గమున మొదటి రెండుపద్యములయందు 'ఏడుదీవులకున్ బ్రాకి యెవనిధర్మలతలు నవలెత్తె నాశాక్యపతి' సుతుని స్వార్థత్యాగము చక్కగా వర్ణింపబడినది. నిర్వాణపథమును కనుగొని 'సంసరణమహాబ్ధిమగ్నమగు మానవకోటి'ని రక్షింప బయలువెడలిన బుద్ధభగవానునకు తొలిసారి తలవంచి పాఠకుడు మ్రొక్కుచున్నాడు. ఈ రీతిని కథను ప్రారంభించుటయందు కవు లొకగొప్ప విషయమును సాధింపగల్గిరి: ఒకవ్యక్తియందు గౌరవము కుదురుట కావ్యక్తి గావించిన ప్రశంసార్హములును, అసాధారణములును అగు విషయముల నెరుంగవలసియుండును. ఇది వరకెన్నడును బుద్ధదేవుని చరిత్రమునే యెరుగని పాఠకుడు సహితము :

'యౌరమునవ్రాలి మైవాంచి నిద్దుర చెందు
లలితాంగి స్నేహవల్లరిని ద్రెంచి.'

వాని వినినంతనె అంజలి ఘటియింపవలసిన దేకదా! ఆసక్తితో, భక్తితో సాగకు డిక ముందు కథవైపునకు కనులు ద్రిప్పుచున్నాడు. సౌందరనందమును చదువగడగినవారు, ఇంతకు పూర్వమే బుద్ధచరిత్రమును సమగ్రముగ నెరింగియుందురని నమ్మకమెట్లు? అందులకే ఆమూడు పద్యములు ముచ్చటగ ముందమర్పబడినవి.

'మున్ను గుఱ్ఱాలజంటలను బూన్చిన బంగరు తేరిపగ్గముల్
చెన్నడు దాల్పగా సరిగ చేలలు దాలిచి తూర్పుగొండపై
నున్న సరోజబాంధవుని యొప్పున నేగెడి'

రాచబిడ్డడు నేడు జోగియై, పాదచారియై, 'మహాద్భుతమైన వినూత్నధర్మ చక్రమ్మును గేల ద్రిప్పుచు' కపిలవాస్తుపురమును జేరవచ్చుచున్నాడు. ఆతని ధర్మబోధనలచే, పండితుడగు బ్రాహ్మణుడే కాదు, పామరుడగు నిషాదుడును- రణశూరుడేకాదు, భీరుడును- శ్రీమంతుడేకాదు, దరిద్రుడును ఆకర్షింపబడిరి.

ఆమహామహు డట్లు కపిలవాస్తుపురమును ప్రవేశించినంతనే అజ్ఞానులగు మానవులు సహితము 'కన్నబిడ్డలవలె మమ్ము రక్షించుననుకొన్న రాసుతుండు', నేడు 'నిఖిలజగము లేలగలవా' డయ్యెనని అవిదితమగు ఆనందమును, అనల్పమగు ఆవేశమును వెలువరించుటలో బుద్ధభగవానుని మహిమ వెల్లడి యగుచున్నది.

ఆకొలది ప్రజాసమూహమును, ఆకొలది రాజ్యమును మాత్రమే ఆత డుద్ధరింపదలచలేదు, నిఖిల

కొక ప్రత్యేకస్థానముకలదు. కాని కథలో సమగ్రమగు సంతృప్తిలేదు.

్ర సౌందరనందం స్థానం

ి :

ష్ణప్రసాద్, బి.యే.

జగమును, అఖిలజంతుజాలమును ఆత డజ్ఞానాంధ కారమునుండి రక్షింప నడుము బిగియించెను.

చుట్టునూ మూగియున్న ప్రజాసమూహమును గాంచినాడు బుద్ధభగవానుడు. అందు 'కొడకు కూ కటి నొకకేల బుడికికొనుచు, రూపమువహించు శోకమన దాల' నిలచియున్న యశోధరను, దుఃఖ భారమున క్రుంగియున్న వృద్ధభూపతిని తిలకింప కుండునా? అందులకే:

'సుతుడంచున్ బతియంచు బాంధవుడటం
చున్ మోహవిభ్రాంతిసం
గతులై, దుస్తరశోకవార్ధిబడి చీ
కాకైన యోజీవసం
తతులారా! కలిపాశబద్ధులగు నా
ర్తప్రాణులారా! జను
ర్మృతి సంపీడితులార! సత్యపదమున్
మీరెల్ల రాలింపుడీ!'

అని నవధర్మమార్గము నుపదేశింప దొరకొనినా డు. 'సుతుడంచున్, బతియంచు' అని ప్రారంభించి, ప్రథమముననే వృద్ధభూపతిని, యశోధరను మేల్కొ ల్ప బ్రయత్నించినాడు. ఈపలుకులు తండ్రిని, భా ర్యను మాత్రమే యుద్దేశించి చెప్పినవి కాకపోయి నను 'సుతడంచున్, బతియంచు' అని ప్రారంభించు టయు, ఆజనసమూహమునం దామహామహుని తండ్రియు, భార్యయు నిలచియుండుట తటస్థించినం దున ఆపలుకులయందు విశేషార్థము స్ఫురించు నవ కాశము కలిగినది.

వయోభారమున క్రుంగియున్న సమయమున, తనపై రాజ్యభారమును వైచి, సంసారమును త్యజించిన, ఏకైకపుత్రుని, విరాగిగా కనులతోజూచి యు వృద్ధభూపతి కలవరపడలేదు, కఠినముగ బలుకలేదు, కరములజోడించి, 'కేవలమ్ము నపవర్గప్రాప్తిసంధాతయౌ గురుడం చిప్పు డెరింగికొంటి నిను గన్గొంటి, మిన్నంటితిన్,' అని పలుకుచు సుతుని పాదములపై వ్రాలెను. ఎంతటి సహనము! అందులకే ఆవంగడమున అవతారపురుషు డుద్భవించినాడు.

పొంగి పొరలుచున్న యౌవనమును సర్వమును ఆతడేయని నమ్మియున్న జీవితమును వమ్మొనరించి అల్లారుముద్దుగ పెరుగుచున్న బాలుని వింత చెయిదములకు పెడమొగముద్రిప్పి రాజ్యమును పోనాడి అర్ధరాత్రమున శయనాగారమును వీడి అడవులకేగి తన్ను వంచించి, నేడు విరాగియై, జోగియై 'అంగీకరింపరే యలరువింటికి దురాసదమైన యీబ్రహ్మచర్యదీక్ష' అని బోధించుచు, కనుల యెదుట ప్రత్యక్షమైన నాథునిగాంచి యశోధర పెదవి కదపినదా? లేదు:

'పతిపదాబ్జాతముల వ్రాలి, పాదధూళి
తనయునకు రక్షగా మోముదమ్మినిలిపి,
'నీ కిదే జోత' లనిపించె నిర్వికార
మానస యశోధర గుణప్రసూనలతిక.'

పైనగీటుంచిన పదములు చక్కని ధ్వనిగలిగి యలరుచున్నవి. ఈపై పద్యమువలన యశోధరా మహాసాధ్వియొక్క అకుంఠితమగు పతిభక్తి, అద్వితీయమగు సహనశక్తి వెల్లడియగుచున్నవి.

యథారాజః తథాప్రజాః అనుసూక్తి ననుసరించి వృద్ధభూపతి:

'దేవ! యీదీనునకు ధర్మదీక్షయొసగు
మనుచు నంజలిబట్టి యార్తాతముదాల్ప
దక్కజనమంత నధికారతారతమ్య
ములకు ననురూపమైన దీక్షలు వహిం'

చెను. ఆనాటనుండియు బుద్ధభగవాను డాపక్కణ
ప్రాంతములయందే శిష్యగణముతో నివసించి
యుండెను.

ఇంతతో ప్రథమసర్గము ముగిసినది. ద్వితీయ
సర్గమునకును, ప్రథమసర్గమునకును భేదమెంతయో
లేదు. సర్వమును త్యజించిన నిర్వికారహృదయు
డగు బుద్ధభగవానుడు ప్రథమసర్గమున ప్రత్యక్షమై
నాడు. ప్రణయవార్నిధియందు మునిగి ప్రియురా
లినే సర్వస్వముగా నెంచు నందు డీద్వితీయసర్గము
నందు గన్పింపనున్నాడు.

బుద్ధుడెంతటి విరాగియో నందు డంతటి భోగి.

'భవమను నైంద్రజాలికుని
పాణితలమ్మున జిక్కి, నశ్వరం
బవు సుఖచంచలాద్యుతుల
కై వలపూని, సువర్ణశృంఖలన్
దవిలిచి యొండొకళ్ళకు స
దా నటియింతురు కీలుబొమ్మలై ;
తవిలి చరింపరాదె నవ
ధర్మము జన్మవిముక్తి కల్గెడున్.'

అని బుద్ధునిమతము,

'చెలది! యీరాగలతలు పుష్పించునట్టు
లీమనోరథములు ఫలియించునట్లు,
దరులొరసి పారు నీ మమతాస్రవంతి
దేలిపోదము పెరతలంపేల మనకు ?'

అని నందుని ఆశయము.

బుద్ధుని సవతి తమ్ముడు నందుడు. అతడు కోడె
ప్రాయపు టందగాడు. ఆతని భార్య సుందరి. ఆమె
సార్థకాఖ్య. ఆదంపతుల ప్రేమ నిరుపమానము.

'పలుకుల్ సేతలు నెమ్మనమ్ము లొకటై
భావింప గారాని కూ
ర్మలపేర్మల్ వలకొకలన్ గిసరటల్
రోసారుణాక్షమ్ముగా
దిలకింపన్ బతిమాలుటల్ పులక లు
ద్దీపింపగా జేయు ము
ద్దులు గిల్గింతలు కౌగిలింతలును బ్రో
ద్దుల్ పుచ్చు నాజంటకున్.'

అట్లు కాలము గడుపువారికి ముక్తిమార్గములు
రుచించునా ?

ఈ కవిశేఖరుల సీసపద్యముల నడకయందు శ్రీవి
కలదు. కవిసార్వభౌముడగు శ్రీనాథుని సీసముల
యందున్న ఒయ్యారమును వీరలు అలవరచు
కొని యున్నారు. సుందరీనందుల అన్యోన్యానురాగ
మును విశదపరచుటకై సమకూర్చబడిన, ఈక్రింది
సీసపద్యమునందలి భావమును, రీతిని గమనింపుడు:

'ప్రాలేయగిరికందరావినోదవిహార
పరులైన సిద్ధదంపతులనంగ,
విబుధతరంగిణీవీచికాడోలల
దూగెడి రాయంచదోయి యనగ,
గవి మనఃపంకజాసవసిక్తమై రసా
గ్రముల నాడెడి పదార్థములనంగ,
నానందపరిఫుల్లమానీంద్రదహరతా
రాధ్వమందాడు జీవాత్మలనగ,

జీకుచింతల దిగద్రావి, చెన్నుమిగిలి,
హృదయసంవేద్యమయ్యు నాత్మైకగమ్య
మైన యద్వయసౌఖ్యరసామృతమ్ము
ననుభవింతురు వారు నిరంతరముగ.'

అది మరపునకురాని దినము. పూలతెప్పపై
జగమునే మరచి విహరించు ఆతరుణదంపతుల
ప్రశాంతజీవితనాటకమునకు భరతవాక్య మా దిన
ముననే యుచ్చరితమైనది. సుందరి ప్రియునిహస్త
ములయందు దర్పణమునిడి 'ముద్దులు గుల్కునీనాస
ముల పొల్పుగనుంగొనుచున్, మృగీమదం బద్దిన
యంగుళీకిసలయమ్మున జెక్కుల బత్రభంగముల్
దిద్దికొనం దొడ'గెను. నందుడును ప్రియురాలి కులికి

పాటును గల్పింప దర్పణముపై నూది ఊర్పుతుంపురులచే దానిని కనుమాయజేసెను. నాతియు 'గెంపుజాల్ వాతెరకంప మంద. గుటిలభ్రుకుటీకలలాట పట్టియై,' శ్రవణోత్పలమున్ గొని, కాంతునిపై విసరివైచెను. తుదిని, ఎట్లో నందుడామె నూరార్చి ప్రసన్నురాలినిగా నొనరించుకొనెను. ప్రణయవారాసిలో నుద్భవించిన కల్లోల మిట్లు చల్లబడినది. మరల:

'దర్పణముదాల్చి నిల్చిన ధవుని మోము
నెడనెడ గనుంగొనుచు రచియించుకొనియె
'జెలియ నును జెక్కులందు విశేషకమ్ము
నెమ్మొగమ్ము సశైవలాబ్జమ్ము దొరయ.'

ఇట్లు పడకింట, 'లలితోపభోగకలనాపారీణుడై నందుడాపడతిన్ గూడి' యున్నసమయమున, మధ్యాహ్నభిక్షార్థియై గౌతముడు, 'మమభిక్షాం దేహి' యను గుమ్మముకడ కరుదెంచి పిలచెను, కాని యాపచ్చకప్పురపు పరిమిళములలో, ఆకమ్మకస్తురి వాసనలలో, లొద్దుగపూలపిండి నలుగులు నూరు పనితొందరలలో, ఈసన్యాసిపలుకులను వినువారేరి? రెప్పపాటంత కాలము నిలచి గౌతముడు వెడలి పోయెను.

భిక్షార్థియై వచ్చినది గౌతముడు, వచ్చినస్థలము నందుని గృహము- ఆదరించువారు లేరైరి, కనికరముతో పలుకరించువారేని కానరారైరి! పాఠకుడు తహతహ లాడుచున్నాడు, కథానాయకుడగు నందుని వర్తమునకు కళంక మాపాది పబడినదే యని కలవరపడుచున్నాడు.—పద్యములతో కథను నడుపు టొక కష్టమైన విషయము కానేరదు, కాని కథావస్తువు నందిట్టి రసవంతములగు ఘట్టముల నమర్చి పాఠకునిహృదయమునందు ముందేమి జరుగునోయను అనుమానమును గూర్చుటకు కొంత కూర్పునేర్పు కావలసియుండును.—'ఉడురాజోపలఘట్టనా సుభగమై వ్యోమమ్ము జంబించు మేల్ పడకింట' నెచ్చటనో నందుడు బంధింపబడియున్నాడు, వేర్వేరు పనులయందు దాడిగపు కాంతలు నియుక్తులయి యున్నారు. సమయమా మధ్యాహ్నము, పిలచినదా ఒకసన్యాసి, ఆత డచ్చట నిలచినకాలమా రెప్పపాటంత.—ఆదరణ జరుగలేదు,—ఇట్టిలోపము లేగృహమున జరుగవు!—ఇందువలన నందున కేల కళంక మాపాదింపబడవలయును? ఈపట్టున నందుని పాత్రపోషణము గావించుటలో నీ కవిద్వయము ప్రకటించిన నేర్పు కొలదియిడరానిది.

'నగరి కప్పుడు చనుదెంచు నాతి యొకతె,' బుద్ధయోగీంద్రుడు వెడలిపోవుట గాంచినది. 'పూజ్యనిగర్హణసింద, స్వామిపై' బడునని, చెంగుచెంగున నందుని కడకేగినది—వార్త నెరింగించినది. బంధనాగారతుల్యమగు పడకటింట, లలితోపభోగకలనాపారీణుడై యున్న నందుడాపలుకులను పెడ[illegible] బెట్టినాడా? లేదు. నిల్ువున నీరయి ప్రాణ[illegible] మోమును గాంచినాడు.

'అన్నయ శే, మహామహిము
డట్టె, జగమ్ము నవార లెంతయున్
మన్ననసల్పుచున్ గురుడు
మాకన దైవము నా కెలంగు లో
కోన్నతు డట్టె, యిట్లు నిల
యోపగి తుండయి, భిక్ష వేడి, య
న్నన్న—, మరేమనన్ మగిడె
నట్టె చెలీ! కను నా యభాగ్యతన్.'

అని హృదయావేగమును వెలువరించినాడు. తానేగి గౌతముని తిరిగి తెచ్చెదనని ప్రాణకాంతను సెలవుగోరినాడు,

'గురుచరణసేవ గావింప నరుగు నిన్ను
నెట్లు వారింతు, గాక నిన్నెట్లుపనుతు?'

అని సుందరి పలవించినది, 'మనసు వశ[illegible]గాక పలుమారు ననర్థము శంకచెసెడున్' అని పరి[illegible]ంచినది.

ఈ సమయమున కవులు ప్రదర్శించిన రచనా

వైభవము ప్రశంసనీయము. నాయకీ నాయకుల మనస్తత్త్వమును (Psychology) ఇచ్చట చక్కగా ప్రదర్శించినారు. ప్రియయగువారిని విడనాడు నపుడు, హృదయము నం దెన్నియో ఆలోచనలు కలుగుట సహజము. ఇచ్చట నందుడు వెడలిపోయెదనని పలికి నంతనె, 'అనుకొననట్టి యీవిరహమక్కట! తార సిలెన్ గదా! ప్రియా!' అని ఆవేగమున సుందరి పలికి, రానున్న దుర్భరవియోగమును తన కెరుక లేకయే సూచించినది, దీనినే ఆంగ్లమున 'Dramatic irony' యందురు.

ఆదరింపబడక అన్న వెడలినాడని విసినంతనె 'చందనఘనసారగంధకలనాకమనీయదృఢోపగూహబంధనము'ను విప్పి, 'సాతిరంజితచిత్రంబరాళితోడ నందు డున్నట్టులే పయనమగుట' ప్రశంసింపవలసిన విషయము. అతని నిర్మలహృదయమును పై విషయమే విశదపరచుచున్నది.

నందుడు గౌతముని సందర్శింపనేగు నపు డాతని చిత్తవృత్తిని వర్ణించు నీక్రిందిపద్యముల యందలి ...ర్పు నేర్పును తిలకింపుడు:

'బుద్ధగతమైన పెనుభక్తి ముందులాగ
వెలదిపై రక్తిలాగు వెన్వెనుక కతని
నూర్మికల మధ్య హంసనా నొప్పెనపుడు
నిశ్చయమ్మున గదలక నిలవకతడు:'

'ఎడయని ధర్మరాగ మెటు
లే నొకముందడుగేయ, రెండుమూ
డడుగులు ప్రేమధర్మ మపు
డాతని వెన్కకుద్రోయు, నీగతిన్
విడువక యొయ్యనొయ్య బెను
వెల్లువపై నెదురేగునట్టి య
య్యొ డుపమువోలె నేగె నెటు
లో యడుగిడ్డన వెన్కత్రొక్కుచున్.'

తాము చిత్రించు కథానాయకులయొక్క మన...స్తత్త్వమును (Psychological aspect) తమ కావ్యములయందు జొప్పించి జయమందినవారు ఆధునికులయందు విరివిగా గన్పట్టరు. ఈనవయుగారంభమున శ్రీతిరుపతివేంకటేశ్వరులును తమ బుద్ధచరిత్రమునందు భార్యను, పుత్రుని పరిత్యజించి బుద్ధుడు పోవుసమయమున

'ఒక కొంతేగును సంశయించును సము
ద్యుక్తత్వముం జెందు వే
రొక కొంతేగు యథాస్థితింగను నిరు
ద్యోగమ్ము పాటించు వె
న్కకు దోతెంచుట కిచ్చగించునట స
న్న్యాసార్థియే యానుగా
కకటా యెవ్వనికేని శక్యమగునా
యర్ధాంగి వర్జించుటల్.'

అని చక్కగా మనస్తత్త్వమును వర్ణించి నవకవులకు మార్గదర్శకులైరి. ఆధునికకృతులయందు గన్పట్టు శుభలక్షణములలో నిది యొకటి.

పడుకటింటినుండి యున్నవాడున్నటులే బయలుదేరిన నందుడు ఎట్లో గౌతమదేవుని సమీపించి ఆ మహామహునివదనమునుగాంచి నంతనే·

'దిక్కులకెల్ల జాలి మరి
దివ్యలకైనను దేరిచూడగా
వెక్కసమైన తేజమున
వెల్గుచు బుట్టువులేని దారికిన్
డెక్కమువోలె నున్నగురు
నింగని, పుల్కలు దేరి, సుందరిన్
దక్క, సమస్తమున్ మరచె
నందుడు బాహిరవస్తుజాలమున్'

'కావ్యము, కళా, ధ్వని విశ్వైక్యభావవాసముత్కర్షమనియు, వ్వాఙ్మయము ప్రత్యేకవ్యక్తిత్వద్యోతకములయ్యును, మానవాంతఃప్రకృతిప్రకటీకరణసమర్థములైన గ్రంథముల సముదాయమనియు, సారస్వతంబు జాత్యున్నతికి దోడ్పడు నాదర్శములును, విశ్వకల్యాణైకాశయములును నిండి యుండుటచే పూజ్యమనియు, వాఙ్మయసందేశమును మన మావశ్యకముగ నాలకింపవలయుననియు' కదా

పెద్దలు నుడువియున్నారు. వాఙ్మయసందేశమువలన మానవుల నభ్యుద్ధరింపదలచిన కవి తాను నిర్మించు పాత్రలయందు, మానవాతీతములగు లక్షణములను జేర్పకుండుటయే పాడి. తాను సృష్టించునాయకుని యందన్ని విధములగు నుత్తమలక్షణములను, మానవుల కసాధ్యములగు విషయములను గూర్చినచో వాని నాదర్శముగా గొనుట కెవ్వరును సాహసింపరు. సహజములగు లక్షణములతో, సామాన్యమానవునికన్న మిన్నగా నాయకునివర్ణించుట యుచితము, అప్పుడే వాఙ్మయసందేశము నాలింప నక్షరాస్యులగువారు చెవియొగ్గెదరు. 'వికృతిలేని పాత్రములు జడసమానములు, మిశ్రచరిత్రములుగాని పాత్రములు ప్రకృతివిరుద్ధములు, నిరంజనత, నిర్వికారత, నిష్కళంకత ఇత్యాద్యభావములు మానవ ప్రకృతికిం జేరినవి కావు, మన నడతలు, మిశ్రములు, ఈ న్యాయమునకు ననుకూలమైనరీతిని పాత్రముల చరిత్రముల జేర్చి విస్తరించుటలో భారతమునకు సీడైన గ్రంథము లెవ్వియును లేవు. సామాన్యకవుల పాత్రములు నిర్వికారములుగ నుండుటయే కాదు, సంశ్లిష్టములును గావు, అవి యేకరసప్రధానములుగాని, నానాభావాభ్యుదయమునకు నాకరములుగావు' అని పలికి విమర్శకాగ్రేసరులగు శ్రీ రామలింగారెడ్డిగారు నవకవులకు గమినింపవలసిన నూతన పథమును జూపుచున్నారు.

పైన వివరించిన పద్యమునందు గీటుంచిన, 'సుందరిన్ దక్క' అనుపలుకులు నందుడు సామాన్యమానవుడనియే లోకమున కెరిగించుచున్నవి. సుందరినిగూడ మరచినచో నాతడు మానవాతీతుడై, జడసమానమైన పాత్రలవరుసలో చేరియుండెడివాడు. ప్రకృతిసిద్ధముగ నిట్లు పాత్రపోషణము గావించి, 'సుందరిన్ దక్క' అను పలుకుల మూలమున నందునకు ప్రేయసియెడగల సాంద్రానురాగమును కవివరులు విదితపరచిరి.

విషయవాంఛల జిక్కి జీవితమును నిరర్థకమొనరించు కొనుచున్న సోదరునిగాంచినాడు గౌతముడు, ఎట్లో జనసమూహమునుండి వెడలివచ్చి తమ్ము సమీపించినాడు. నందుడును, గౌతముని భిక్ష యింపవేడి, తిరిగి తన గృహమునకు గౌతము ఆహ్వానించినాడు. గౌతము డాదినమున కింక భిక్షే శన మక్కరలేదని తెలిపినంతనె చిన్నబుచ్చుకొ 'ప్రేయసీముఖవిశేషకదర్శనధర్మలోపసంచలిత మ స్కుడై వెనుకచక్కికి' జార మొదలిడినాడు గౌతము డిది గ్రహియించి వానిచేతికి బిచ్చపుపా నొసగి ముందు నడువదొడగెను. వానివెంట నం డును నడువక తప్పినది కాదు.

నందుడు విషయవాంఛాలోలుడు, గౌతము విషయవాంఛాదూరుడు, నందునకు సన్మార్గము జూపవలయునని గౌతముని ప్రయత్నము, గౌత నకు తనప్రేమ నెరుకపరచి సత్వరము భా కడ కేగవలయునని నందుని యత్నము. నందు 'ఎటకో తన పోక, మరల నెప్పటికో రాక యరయ రక యవశుడై యరుగు' చుండెను.

ప్రథమమున లోకమునందలి భయంకరముల విషయములగూర్చి, ఎరుకపరచి, తుదిని ధర్మో న్యాసము గావింపదలచి, గౌతముడు, తమ్ము జీరి, బుజ్జగించి, సహజమగు వాత్సల్యము జూపుచు:

> 'తల్లి యొడిలోని బిడ్డను దస్కరించు
> బిగువు కౌగిలి తెగద్రెంచి ప్రియులబాపు
> నకట! మృత్యువు నిర్దయురాలు, దాని
> లీలకుం బ్రతికారముల్ లేవు జగతి.'
> 'నేడుగాకున్న రేపుగానీ, మరొక్క
> నాడుగానీ, వియోగమున్నదియె సుమ్ము
> జంతుకోటికి మృత్యువశమ్ముకతన ;
> నాడు విలపించి లాభముండదు కుమార !'

అని పలికి జీవిత మనిత్యమని విశదపరచెను. 'వియోగమున్నదియె సుమ్ము', 'పరువము నీటిబుడగ' మొ లగు పలుకులమూలమున,నందుని హృదయమునం నిర్మింపబడియున్న మహోన్నతప్రేమసౌధము నేలమట్టమునకు నిర్మూలన మొనరింప బ్రయత్నిం

గాడు. తుదిని 'ఇంతటనైనను సౌమ్యబుద్ధివై తిరిగి, ప్రియావిమోహజలధిన్ దరియింపుము దారిచూపె న్' అని వాగ్దానమొనరించి సోదరుడు ప్రత్యుత్తర మీయకపూర్వమె, వేరొక శిష్యుని రావించి కుమారనందునకు ధర్మపథమ్మున దీక్షయిమ్మని', ఆజ్ఞాపించెను. మన్మథమన్మథుండగు నందుడు క్షణములో భిక్షువుగా మారిపోయెను.

భిక్షుకుని వేషమునుదాల్చిన నందునకు హృదయమునం దావేశము అణగిపోలేదు. తన చిత్తవృత్తిని గౌతముడు కనుగొనునేమో యను భయమొకవంక, ప్రేయసిపై యనురాగ మొకవంక, తనిని తల్లడపరచినవి ఈక్రింది సీసపద్యము కవిశేఖరుల ప్రతిభను వెల్లడించుచు నందుని చిత్తవృత్తిని విశదపరచుచున్నది

'సుడివెట్టి లోగొను నడిసంద్రపుదుపాను
　　గడవ నీదెడి యీతకాని వోలె,
గలయనల్లెడు బన్నువల జిక్కి బయటికి
　　నురికి పారదలంచు నుడుత వోలె,
అసమయాగతులైన యమకింకరులబారి
　　పడక, దాగొనజూచు ప్రాణము వలె,
భయదవృత్తాంతదుస్స్వప్నంబు నుండి మే
　　ల్కొనలేక కలగెడిమనసు వోలె,
భిక్షుమండలిచే జిక్కి, పెనగులాడి,
వేడుకొని, బిట్టుగా విలపించి, కసరి,
విసివి, చేష్టలుదక్కి సొమ్మసిలి వ్రాలి,
సుందరీప్రాణధనము భిక్షులకు దక్కె.'

ఇంత రమ్యముగ సీసమును నడుపగల నేర్పు, అలంకారయుతముగ నింత నిర్మలముగ విషయమును విశదీకరింపగల ప్రజ్ఞ నేడే కొలది కవికుమారుల యందో గానవచ్చుచున్నది.

'ఆత్మసుందరిన్ సంతతసేవలందనుపు నందుడు' డు భిక్షుమండలి చే జిక్కినాడు.—'పంతము గర్వరేఖయును భాసిలుమానిని' యగు సుందరి భావిజీవి మేమగునో యని పాఠకు డుత్కంఠతో వేచియున్నాడు. 'బిగువు కౌగిలి తెగద్రెంచి ప్రియులబాపు' అని మృత్యుదేవతనుగూర్చి పలికిన గౌతముడు మాత్రము గావించినదేమి? అని పాఠకుడు ప్రశ్నించుట కవకాశము చేకూరినది. కొలదికాలములోనే ఆ యనుమానము నివృత్తి కాగలదు.

'దారమ్ము తెగిన ముత్యాలకోవయుబోలె బొటబొట కన్నీటి బొట్టులురుల,' సుందరిద్వారముకడ వేచియున్నది. 'పంతము గర్వరేఖయును భాసిలు' మానిని గావుననే, గృహమువీడి, ఇంతదనుక వెనుదిరిగి రాని భర్తపై నామె క్రాగ్రహ మంకురింప మొదలిడెను. గృహాంగణమున నిలువనేరక, 'ఒడలు తెలిసియు దెలియని యునికిదోప నడ్డముగ వ్రాలె బాల పర్యంకమోల.'

నందుని వెదకివచ్చుటకై జనుచున్న చెలియకాలి సవ్వడి విని, సుందరి ప్రియుడరుదెంచెనని 'ఒక్కకంటను జిరునగ వొకట దెచ్చికోలుకోపమ్ము తుంపురుల్ గురియుచుండ, నడగుకంటె నెడంద ముందడుగు వేయ' ద్వారముకడకేగి, నిజ మూరసి, 'అనిలవశమ్మున జని, గట్టును డీకొని తిరిగి సుడివడుపడవరీతి, తూలుచు, సోలుచు వచ్చిపరుండెను.

ఈచిన్ని విషయము, సుందరియొక్క హృదయావేగమును. చిత్తచాంచల్యమును, విశదపరచుట కన్ని విధముల సమర్థమైయున్నది. స్వభావసిద్ధముగ నుండి ఈవిషయము కథావస్తువునకు వన్నెగూర్చినది.

'మరులుగొల్పి చెట్ట మాయలు పచరించు యెవతె యాచికొనెనొ యిల్లుసేర్చి,' అని స్త్రీస్వభావమున కనుగుణముగ సుందరి తలంచినది. వెదుకబోయిన చెలియ వచ్చినదని విని, 'ఆసయు, భయమును, శంకయుదోప ప్రియునిగూర్చి ఆతురతతో ప్రశ్నించినది సుందరి. చెలికత్తె వదనముఁగాంచి, 'అశ్రుసిక్తములైన నేత్రాంచలములె చెప్పుచున్నవి వాని దుశ్చేష్టితమును' అని హృదయమునం దణగియున్న క్రోధమును మరల వెలువరించినది. సుందరియొక్క మనస్తత్వమును వర్ణించుటలో కవులెంత దనుక జయ

మందిరో తెలుపుట కీవిషయములే నిదర్శనములై వెలయగలవు.

బుద్ధభగవానుని వెంట ప్రియు డరిగినాడని విని, మూర్ఛవోయిన సుందరినిగాంచి చెలికత్తెలు గావించిన సపర్యల వర్ణనము పూర్వకావ్యముల యందలి పోకడలను బోలియున్నది. సేదదేరిన సుందరి :

'అమృత పరిపూర్ణమైన పాత్రమున యందు
జేతులారగ విసముపోసితి వయారె!
అనుభవింపగ మనసు లేదయ్యె నేని
పాత్రమును దొల్తబూనిగింపంగ నేల?'

యని విలపించినది. ఈ పై పద్యమునందలి భావమత్యున్నతమై 'భావకవిత్వము' యొక్క ఛాయల నలవరచుకొని నవీనతను ప్రకటించుచున్నది. ఈ కావ్యమునందు కవులు కేవలము ప్రాతపోకడల ననుసరింపను లేదు, క్రొత్తపోకడల పరిత్యజింపను లేదు. తమ నేర్పువలన 'క్రొత్తపాతల మేలు కలయికను' సాధింపగల్గిరి.

పంతమునకును, గర్వమునకును నిలయమైన మానిని గావున, ఆమె, 'నీరసపుశాంతమె' తుదిని భర్తకు శరణ్యమైనందులకు వగచినది. ఇంకను పెక్కురీతుల పలవించి, తుదిని 'తెలివిమాలిన నన్నె నిందించుకొందు'నని పలికి మిన్నకుండినది

తనభర్తను సన్యాసినిగావించి, తమ పొత్తెడ సేసి, తమభావిజీవితమును వమ్మొనరించిన, గౌతమదేవునిగూర్చి పలుకుట కామెకు నోరురాలేదు. గౌతముడనిన లోకము నుద్ధరించుటకు వెలసిన మహాపురుషుడని ఆమె తెలిసికొనియే యున్నది, కాని పండువంటి కాపురమును, పాలవంటి యౌవ్వనమును, దగ్ధమొనరించెననెడి ఈసు ఆమె హృదయమున లేకపోలేదు. ఆవిషయమును మరచుట స్త్రీస్వభావమున కలవికానిపని. అందులకే గౌతమమునియందుగల గౌరవమును మరువనేరక, హృదయమును కాల్చివేయుచున్న వియోగాగ్నికి తాళనేరక, 'మొగ్గను ద్రుంచుట, పిందెకోయుట'లు తగునాయని, ఆవేశమున ప్రశ్నించుచున్నది. మరియు, 'దోసమొనర్చుచుండుటయు దోసిలియొగ్గుట మాకుజెల్లు, నాదోసము లెల్లసైచి తరితో దయ సూపుట మీకు జెల్లు'నని వినయమున బలికినది, తుదిని :

శోకరూపిణియైన యశోధరాంబ
కీతటిన్ దోడికోడలనైతి నిజము;
శాక్యకులమున బుట్టిన సతుల కెల్ల
భర్తృవిరహమె నోముల ఫలమ? దేవ!

అనిపలికి, ఎట్లో తెన్నుదా నూరార్చుకొన ప్రయత్నించినది. కాని, 'విలపించు నామనోహరు నెలుగుల్ చెవిసోకుచున్నవిచటికి నాకున్' అని ఆవేదనము నెరుకపరచి, పాఠకుని హృదయమును సహితము కరగింప గలిగినది.

సుందరిపాత్రపోషణ మిచ్చట రమ్యముగ నిర్వహింపబడినది.

పంచమసర్గమునందు నందుని యనుతాపము వర్ణింపబడినది. కాపురము చితికి పోయెననెడి ఆసున గౌతమునిగూర్చి సుందరి కఠినముగ బలుకక తనసహనశక్తిని, వినయసంపత్తిని విశదపరచి యున్నది. ఇంక నందు డేరీతి ప్రవర్తించునో చూతము.

'ఎవ్వారికేని శక్యమగునే యర్ధాంగి వర్జించుటల్' అనికదా పెద్దలు నుడివియున్నారు. అట్టియెడ, పొంగిపొరలుచున్న యౌవ్వనమును, అసమానమగు సౌందర్యమును, 'ముద్దులు, గిల్గింతలు, కౌగిలింతలతో' కాలమును బుచ్చు నాచారమును గల్గియున్న నందుడేరీతి సుందరిని మరువగలడు? మానవున కది సాధ్యమా! గౌతముని తలంచి నందుడు దుర్భాషలాడినాడా? లేదు 'అన్నయనుజ్ఞ లేక యడుగావల బెట్టశక్తి లేదు, తత్సన్నిధికేగి నా వగపుచందము దెల్పశక్తి లేదని,' దుఃఖించినాడు. గౌతమదేవుడు తనలో 'మనోబలమ్మునను, ధర్మబలమ్మునను గట్టి తెచ్చె'నని ఆతడు గ్రహింపక పోలేదు. కాని

'సరసకలహమ్ము వేళ నంజలి ఘటించి
ధన్యమైనట్టి నందు హస్తద్వయమున

నొకటి బిచ్చపు బాత్ర మోయుటకు దొడరె
దుడుచుచున్నది బాష్పబిందువుల నొకటి.'

తన్నుదా తలచికొనినపు డాతని హృదయము నీరై పోయినది. ఆమనోబలము, ఆధర్మబలము, ...యెడ కొరవడియున్నవి, మానవాతీతుడగు గౌ...దేవునకును, ఈతనికిని పోలిక కుదురుటెట్లు ? ...మందరిని తలచి యాతడు విలపింపని క్షణము ...ను. తన యదృష్టమును తాను తలచినాడుగాని, ...ను దలచి కఠినముగ బలుకలేదు. నందునిపాత్ర ...ణ మింతవరకు చక్కగా నిర్వహింపబడినది. ...హరిని మరువజాలునంతటి మనోబల మాతని లేకున్నను, కనలి యన్నను దూషించు నంతటి ...వివేక మాతనియెడ గానరాకుండుట సంతసింప...న విషయము కాదా ?

...ష్ఠసర్గ మీగ్రంథమునం దుత్తమస్థానము నలం...చుచున్నది. ఇందొక సందేశముకలదు. ఈసర్గమే ...కావ్యమునకు గౌరవమును, స్థిరత్వమును సంపా...చి పెట్టుననుట అతిశయోక్తి కానేరదు.

...కృశించి, పన్నెదొరిగి, దైన్యమున మునిగియున్న ...దుని కడ కరుదెంచుచున్నాడు గౌతముడు తన ...శీశత్వమును గనెనేమొ, వినెనేమొ యనెడి ...రితనము, తనస్థితినిగాంచి విడచిపుచ్చునెడి వెఱ్ఱి ...గాను; తన జీవితమును వమ్మొనరించెనని రవ్వంత ...గాను, పూజ్యుడగు అన్నయెడ తనకుగల్గిన భావము ... పాపశంక నందుని పేదమనమును కలచి ...లు పరచినవి.

గౌతముడు తమ్ముని చేరజీరి, స్వార్థమును త్యజిం... ఇతర శిష్యుల రావించి, వారలను ఆతనికి ... వాని యావేదనమును తగ్గింప బ్రయత్నించెను.

...పరుల రక్తమాంసములను పీల్చి, బొజ్జలునింపు..., కరుణయను దాని పెరుగక, ధనము నార్జించు ... తమజీవితపరమావధిగ నెంచు మానవులు, ...యొగ్గవలసిన విషయము లీగ్రంథమునం దెన్ని ...గలవు. ఒక్క నందుడేకాదు, ఈకాలమువారును, ముందుతరములవారును, ఇందు పొందుపరుపబడిన గౌతమదేవుని సందేశము నాలించి సత్కార్యాచరణకు గడంగుట లెస్స :

'ఆకలిబాధచే శెమట
  లారని గాసికినోర్చి, ప్రాణముల్
పోకడపెట్టు వారి శ్రమ
  మున్ రుధిరమ్ము గడించి యీయగా
జేకురినట్టి యర్థము లి
  సీయనిరోయ కోటుల్ భుజింతు వ
న్నా! కృపమాలి, ఘోరకలు
  షాత్తతదుచ్ఛములైన భోగముల్.'

* * *

స్వర్గఫలకాంక్ష రాజ్యవిస్తారకాంక్ష
జన్మములటంచు సంగ్రామసరణులంచు
జనులు కురియించు రక్తవర్షమ్ము కతన
దడియుచున్నది భూదేవి తనువుకుట్ల.

* * *

పొదుగు విడువని పిల్లపై బుద్ధిపారి
యుడలునన్ దల్లి మేక నూనాంగణమున
రాల్చు కన్నీటి బొట్లంకురములు గాగ
మొలచుచున్నవి విషవృక్షములు కుమార!

* * *

నకనకలాడు పొట్టకు నింతగంజి యే
  నొదవని నిరుపేద యుమ్మలికయు,
వేకియొత్తిన మందు మాకు పథ్యము పాన
  మరయు వారలులేని యనదమూల్గు,
అస్త్రజర్జరితాంగులై రణక్షోణి ది
  క్కరి యేడ్చువారి యాహారవమ్ము,
పతివియోగం బేకసుతవియోగము జత
  యైపొక్క నిర్భాగ్యురాలి కూయి,
అంధపంగ్వాదులగు వికలాంగులెల్ల
సలుపు గగ్గోలు నేకమైజగతి, శోక
భీకర మహాంబునిధియాచు, విరతిలేక
యడలుచుండగ జెవిదూరదా, కుమార!

* * *

ఆకలి సెగకు గాయమున మాంసాదులు
    హరియించి పోవ శల్యములు మిగిలి
పొలుపెత్తి, పాలి, కన్నులగుంట లేర్పడి
    బోరయెండగ, బొజ్జబూరటిల్ల,
బడక కాళులతోడ నడయాడుచల్లన
    బెరటిలోనికి నేగి బిడ్డ డచట
మంటిపెళ్లల దినుచుంట గన్గొనియును
    వలదని వారింప వాకు రాక

కుత్తుకన్ నల్లపూసయై, గుండెలోన
వడ్లగింజయై, గనుల బాష్పములు లేక
కడుపు చుమ్మలు చుట్టగా నడలుచున్న
తల్లులం గాంచవో నీవు తమ్ముగట్టి?

హృదయమును జలదరింప జేయు పై పద్యములు ఈ గ్రంథమున కలంకారమునుగూర్చు విలువగల మణులు ఇందు వర్ణింపబడిన విశ్వదైన్యము, ఆకాలముననేగాదు, నేడును నిలచియున్నదని తలంచుట పాడి. నేడు మనదేశమును—మనదేశమునే కాదు, ప్రపంచమునంతటిని యుజ్జ్రూతలూపుచున్న విషయ మిదియే. ఇట్టి యుత్కృష్టమగు విషయమును, ఈగ్రంథమునందు పొందుపరచి ఈకవిశేఖరులు తెనుగు జాతికి మహోపకారమును గావించియున్నారు. ఈ వాఙ్మయసందేశ మమూల్యమై, అనితరతుల్యమై యలరుచు, కలకాలము నిలిచియుండును. దేశాభ్యుదయమునకును, సంఘసేవకును నడుము బిగియించిన యువకులెల్ల రీ సందేశము నాలించి, భావికర్తవ్యమును నిర్ణయించుకొందురు గాక.

ప్రాసాదో పరితలముల
దాసీ జన కల్పమాన తత్తద్భోగో
ల్లాసలలితాత్మలెల్లద
యాసారవిదూరులో? మహాంధులో? తనయా!

అని బుద్ధభగవానుడు నందుని ప్రశ్నించుచున్నాడు. ఇందులకు ప్రత్యుత్తరమును ఈకాలమువారును నిర్ణయించుకొని సంఘాభ్యుదయమునకు ప్రయత్నించుట యుచితము.

బుద్ధుని ధర్మోపదేశమును విని, నందు డొకింత వెనుకాడి, తుదిని ధైర్యము తెచ్చుకొని, 'ప్రేమము లేమికన్న, నిప్పచ్చరము వేరుకలదె దేవ!' అని ప్రశ్నించి, 'ప్రణయలాస్యకళోచితరంగమైన ఈపుడమి'ని, అల్పబుద్ధులు ప్రధనభూమిగా నొనరించుచున్న విషయము తానును తెలిసికొనినట్లు విశదపరచినాడు; కాని

'నా కీలోకముతో బనేమి వినుమ
    న్నా! పాల మున్నీటిలో
నేకాంతమ్మగుచో ప్రవాళములచే
    నేపారు ద్వీపమ్ములో
నాకుల్ రాలని పూలు వాడని వసం
    తారామమధ్యమ్ములో
రాకా చంద్ర సహస్రముల్ వెలుగు హ
    ర్మ్యాగ్రమ్మునం దొక్కటన్;
నాకున్ బ్రాణము ప్రాణమైన చెలితో
    నానాసుఖముల్ లతా
నీకమ్మైన్ పెనగొన్న డోలికలలో
    నిఃఖేద దివ్యామృత
స్వీకారమ్ము భజింపుచున్ సమయముల్
    సీమల్ వెసన్ దాటి, యే
కా కారమ్మును నిత్యమై నెగడున
    య్యానంద మర్థించెదన్.'

అని స్వకీయప్రేమసిద్ధాంతమును వివరించి, తన స్వార్థమును వెల్లడించినాడు. ఆత్మసౌఖ్యమును సాధించుటయే నందుని ఆశయము, విశ్వమానవసౌభ్రాతృత్వమును పెంపొందించుటయే బుద్ధుని మతము. మమతలేని ప్రేమయే నిత్యమైనదనియు, 'ముజ్జగమ్ము నాత్మ సంసారముగ నెంచి' ప్రేమించువాడే ధన్యుడనియు, బుద్ధభగవానుని అభిప్రాయము. బుద్ధుని ఆశయము లెంత విశాలములో, నందుని ఆశయము లంత సంకుచితములు, బుద్ధుడవతారపురుషుడు, నందుడు మానవమాత్రుడు—అందులకే వారి యభిప్రాయములయం దంత భేదము గోచరించుచున్నది.

'కామవికార మించుకయు గల్లదయేని, కుమార! చెప్పుమా, ప్రేమకు నాటపట్టయిన ప్రేయసికై యిటులేల పొక్కెదో?' అను బుద్ధుని ప్రశ్నకు, నందునకు ప్రత్యుత్తరమే స్ఫురింపలేదు.

'.... ..తా, దనయాలి, యాత్మసం
తానము, తోడ బుట్టువులు, తల్లియు
దండ్రి కులమ్ము, దేశమున్
మానవు, లెల్లప్రాణులు, కుమార! స
మస్తము దాను గావలెన్.'

అని తెలిపి బుద్ధభగవానుడు జాతిని హృదయమునందు విశాలాశయములను పెంపొందింప ప్రయత్నించినాడు.

'తీయతలపులు మొదలంట ద్రెంపుమనుచు
హృదయమునానమ్ము త్రుంపుమం చేవచింప
ప్రేమశూన్యము గాదోయి భిక్షుగణము,
జీవకారుణ్యమే మాకు జీవకఱ్ఱ.'

అని సత్యమైనట్టియు, నిత్యమైనట్టియు. అనుకరింపనర్హమైనట్టియు, ప్రేమతత్వమును బుద్ధభగవానుడు విశదపరచినాడు. ఇట్లు బుద్ధుని ధర్మబోధనల నాలించి, కొంతవనుక తృప్తినిగాంచిన, నందుడు: 'ఏనా కడ సమ్మతిమై నవధర్మమార్గమున్ బూనగ నేర్తునెట్టులు? ప్రభూ! సవాదర్మిణి వీటి బుత్తునే?' అని పలికి తన హృదయమునం దింక నేమూలనో నిలచియున్న స్వార్థమును బయల్పరచినాడు.

'తా, దనయాలి, ఆత్మసంతానము, తోడబుట్టువులు, తల్లియు, దండ్రి, కులమ్ము, దేశమున్, మానవులెల్ల ప్రాణులు, కుమార! సమస్తము దాను గావలెన్' అని కదా బుద్ధు డింతకు పూర్వమే బోధించినది. అట్టియెడ నొక్క సుందరిని గూర్చియే ఆతడట్లు కోరుటకు కారణమేమి? అతని హృదయము నిర్మలము కాలేదనియే తెలుపవలసియున్నది. సుందరి తప్ప వేరొకప్రాణి ఈవిశాలప్రపంచమునందు నందునకు, ఇంకను గోచరింపకుండుట శోచనీయము.

ఇది గ్రహియించినాడేమో బుద్ధభగవానుడు, కొంచె మాలోచించి 'గానిం డే నివు డేల కాదన వలెన్; గాంతానిమిత్తమ్ముగా, హానిం జెందక యుండుగాక మన ధర్మాంకూరముల్ పుత్రకా!' అని మాత్రము పల్కి నందుని యభీష్టమును దీర్ప సమ్మతించెను.

నందుడు, బుద్ధుని కడ చిక్కుబడియున్న కాలమునందు, గృహమునం దొంటరిగనుండి, భిక్షుకుల వృత్తాంతములను వినుచు కాలము గడపుచున్న సుందరికి, హృదయమునందు పరివర్తనము కలిగినది భావికాలమున జీవితమాధుర్యమును, భర్త సాయమున తనివిదీర నసుభవింప నుబలాట పడుచున్నయౌవ్వనవతి, రూపవతి అగుసుందరి కింతలో హృదయమునందు పరివర్తనము గల్గుటకు ప్రబలమగు కారణము గన్పించుటలేదు. భర్త గృహమున కిక తిరిగి రా నేరడని నిరాశచెంది ఆమె తనహృదయము నిట్లు తప్పనిసరిగ మార్చుకొనినదని తలంపవలసి వచ్చినది అట్టులేగాకున్న సన్యసించిన భర్తనుదలచి సేబాసనిన సాధ్వి 'దినదినమ్ము నాయన్నదమ్ము లిరువురి దలించి నిట్టూర్చు, నింటనున్న తిమ్మకలపోసి యుత్కంఠనుమ్మలించు''టకు గల కారణమేమి? మానవహృదయమునకు, అందును స్త్రీహృదయమునకు గల దుర్బలత్వమే (Human-weakness) ఇందులకు కారణమైయుండును. ఈకారణములవలన:

'అడవులకు నేగి యిల్లు నాకడవికాసె
నయ్యెడవి నేవళము జేయవలెనె నేను?'

* * *

'అతడొవర్చు లోకారాధనమునకు
నుదకమై, పుష్పమై యుపచరింతు'

* * *

మొదలగు సుందరి వాక్యములయందలి సత్యము ననుమానింపవలసి వచ్చినది

సుందరిని తుదిని బుద్ధభగవానుడు శిష్యగా పరిగ్రహించెను. ఆనాటినుండియు ఆమె పేదల నాదరింప

గడగెను. ఒకనాడామె యొక నిరుపేదగృహమున కేగగా, అచ్చటకు సేవయొనరింపవచ్చిన నందుడు తటాలున ఆమె కంటబడెను. ఇరువురును కరముల సాచి, యొకరినొకరు సమీపించి, అట్లే నిలచిపోయి 'తామెట్టకేని యనిరి 'గచ్ఛామి బుద్ధంశరణ'మటంచు. ఇంతలో గౌతమదేవు డచ్చట కరుదెంచి, వారల దీవించి, అనాధశిశువుల నిరువుర నాభార్యాభర్తల కొసంగెను. ఇరువురును దేశికస్వామికి జయము పాడిరి. అంతటితో నీ కావ్యము ముగిసినది. కాని ఈ దంపతుల హృదయములందు కలిగిన పరివర్తనము కడవరకు నిలిచియుండునా, లేక, 'కాంతానిమిత్తంబుగా హానిం జెందక యుండుగాక మనధర్మాంకూరముల్ పుత్రకా' అను బుద్ధుని పలుకులను బలపరచుట కుపయోగించునా, అను సంశయము పారకుని హృదయమునం దట్లే నిలచియున్నది. 'దామెట్టకేని యనిరి' గచ్ఛామిబుద్ధం శరణమటంచు,' అనెడి పలుకులే వారి హృదయము లింకను అనురాగరహితములు కాలేదని తెల్పుచున్నవి.

మొత్తముమీద తుదిరెండు సర్గములయందలి కథ పారకునకు సమగ్రమగు సంతృప్తిని గూర్చుట లేదు.

ఆధునికాంధ్రవాఙ్మయమున వెలసిన కావ్యములందు సౌందరనందమున కొక ప్రత్యేకస్థానము కలదు: పాత్రల మనస్తత్వవర్ణనమువలనను, పొందు పరపబడియున్న అమూల్యమగు సందేశమువలనను ఈగ్రంథము ప్రశంసార్హమై వెలయుచున్నది. ఈకవు లిట్టి గ్రంధములనే మరికొన్నింటిని వెలయించి ఆంధ్రభాషాయోష నలంకరించెదరు గాక!



శాసనదుష్పరిణామమువలననే రాజకీయ విప్లవప్రారంభము

విప్లవవాదము

సత్యముయొక్క అంతర్వాణియే విప్లవము—

న్యాయముయొక్క స్వచ్ఛస్వరూపమే విప్లవము—

సాంఘికజీవనమును అభివృద్ధిచేయునదియే విప్లవము—

రచయిత

శ్రీ గిర్రాజు రామారావు

విప్లవవాదము స్థిరమైన సత్యమునుండియే వెలువడును. కాని సత్యమనునది అన్నియవస్థలలోను ప్రియముగా నుండునది యుండదు. విపత్తులలో మానవుల మనోభావములు చలించుచుండును. కాని ఒకప్పుడు కష్టదశలో సద్భావము దృఢముగా నిలువబడిపోవును. ఈసద్భావ మొకప్పుడు కుత్సితముగను భీషణముగాను కనుపించును. ఏదియైన ఒకవస్తువు శుద్ధియగుచున్నప్పు డనేకవికారరూపములు దాల్చి తుదకు తానెట్లు నిర్మలమగునో అట్లే సత్యము, స్వార్థము మొదలగు దురాచారములకు లోనగునప్పుడు సత్యము భీషణరూపమును దాల్చుకొని బయటపడును. శాంతమూర్తులు ప్రచండరూపమును దాల్తురు. విప్లవము సత్యముయొక్క భీషణరూపము. అది ఎంత భయానకమైనను సరే పవిత్రమైన సత్యముకొరకు, శాంతికొరకు, ప్రయత్నించుచునే యుండును.

విప్లవమనుమాట చాలభయంకరమైనది. శాంతిప్రియులు శక్తిమంతులైనను సరే విప్లవమన్న భయపడుదురు. రాజులెంత ఉదారులైనను, విప్లవము నణగద్రొక్కుట కెన్నియో శాసనములు పుట్టింతురు. మొత్తముమీద రాజులకు ప్రజలకు కూడ విప్లవమన్నభయము. కాని ప్రపంచమున రాజ్యములు స్థాపింపబడినప్పటినుండియు అప్పుడప్పుడు విప్లవములు లేచుచునేయుండెను. రాజులు వాని నణగద్రొక్కుటకు క్రొత్తక్రొత్త శాసనములను పుట్టించి వానికి తగినదండన విధించుచునేయుండిరి.

సత్యముయొక్క అంతర్వాణియే విప్లవము. న్యాయముయొక్క స్వచ్ఛస్వరూపమే విప్లవము. సాంఘికజీవనమును అభివృద్ధిచేయునదియే విప్లవము. రాజ్యదురధికారమును తొలగించుటకు ఇది పరమౌషధము, శాంతిస్థాపనమున కిది యొక ప్రళయమువంటిది. సంఘము ఈర్ష్యలోపడి, ద్వేషమును పెంచుకొని, అజ్ఞానములో మునిగి అనాచారము లొనర్చునప్పుడు దానిని బాగుపరచునదియే విప్లవము. ప్రకృతిలోగూడ ఉప్పెన, సుడిగాలి, నదులుపొంగుట, భూకంపము మొదలగునవి కల్గుచున్నవి. వీనిలో మంచిచెడ్డలు లేకపోలేదు. ప్రకృతోద్వేగమే విప్లవము. ఇదియే సత్యమైన అగ్ని. ఈ అగ్నిలో పాపము, స్వార్థము, దురాచారము మొదలగునవి భస్మమైపోవును. శాంతి, తృప్తి, నూతనసంస్కారము నిలచియుండును.

విప్లవము ఈశ్వరుడు రచించినవిధానము. ఇందులో స్వార్థములేదు. పాపమంతకంటెలేదు. స్వార్థపరుడై ఒక్కడు విప్లవమును లేవదీయడు. జనులలో తనంతతానే ప్రజ్వరిల్లును. రాజు కఠినపాలకుడగుచో జనులలో స్వాతంత్ర్యభావన ప్రజ్వరిల్లును. అట్లు ప్రజ్వరిల్లిన ఒక్కని సాహసముతో పదిమందిసిపాయిలు కూడ యుద్ధముచేయలేరు. అతడు పవిత్రుడైన వీరుడు, ఆత్మత్యాగి. మృత్యువును చూచి ఆనందపడును. అతడే మహాయోగి.

క్రీస్తువు, మహమ్మదు, సుకరాత్, శ్రీకృష్ణుడు, దయానందుడు ఇట్టి మహాపురుషులే వీరివిప్లవవాదము మిథ్యావాదులకు విరుద్ధముగా నుండెను. వారి యుపదేశములు ప్రతిభాశూన్యములుగా నుండెను. జనులు భయపడుచుండిరి. భయములో మూర్ఖతకూడ ప్రబలిపోయెను. రాజులపైకత్తికట్టిన విప్లవవీరులుగూడ కలరు. అమెరికా, యూరోపు, ఇండియాలలో విప్లవమును లేవదీసి ఆహుతియైన వీరుల చరిత్రము లిప్పటికి చరిత్రగ్రంథములలో ప్రకాశించుచునేయున్నవి.

శాసనములు, సాంఘికనియమములు

మనుష్యనిర్మితములు. కాని సత్యము ఈశ్వరనిర్మితము. అధికారాంధత్వమున సత్యము నుల్లంఘించినప్పుడే విప్లవము బయలుదేరును. వేదములలో విప్లవమెప్పుడు ప్రారంభింపబడవలెనో యను నియమములుకూడ వ్రాసియున్నవి. పురాణములలో విప్లవమునుగూర్చిన కథలున్నవి. రాజులను క్రిందికిలాగి ప్రజాపాలనమును స్థాపించినట్లు కథలున్నవి. నిన్నమొన్నటి వందేమాతరం ఉద్యమముయొక్క కారణములు మనకు తెలిసియే యున్నవి.

శ్రీకృష్ణుడు ప్రపంచములోని యందరి విప్లవకారులకంటె గొప్పవాడు. అతనిలో ఈశ్వరాంశయున్నదని ఒప్పుకొనక తప్పదు. రాజనీతి పెడదారిని పడినప్పుడు, సంఘమున దురాచారములు సాగినప్పుడీతడు జన్మించెను. అతడు జన్మించినతోడనే మృత్యుముఖమునుండి తప్పించుకొనెను. ప్రకృతికూడ మానవులకు వ్యతిరేకముగా పనిచేయుచుండెను. ఎచ్చట చూచినను అరాజకము. ఎచ్చట చూచినను శాంతములేదు. స్త్రీమర్యాద కాపాడువారు లేరు. మునుల ప్రశాంతసమయము నిలుపువారులేరు. రాజులకు నీతిలేదు. మర్యాదలేదు. ధర్మమంతకంటెలేదు. ఈ సమయములో శ్రీకృష్ణుడు విప్లవవాదము లేపెను. ఈవాదములో తనచాకచక్యము, కపటము, రాజకీయనిపుణత్వము జూపక తప్పినదికాదు. ఇది యంతయు శాంతికొరకే.

సనాతనధర్మము నుద్ధరించుటకు నడుముకట్టినవారుకూడ విప్లవవాదులే! క్రీస్తు, శంకరుడు దయానందుడు ఇట్టివారే! న్యాయము, సత్యము, అహింస వీనినుద్ధరించుటకూడ విప్లవమే. అయ్యది ప్రభుత్వవాదమున కెదురు కావచ్చును. ధర్మసమాజమున కడ్డురావచ్చును. జనసమూహామునకే గిట్టకపోవచ్చును. కాని వారివాదము మాత్రము పాపముకాదు. అధర్మము కాదు.

అయితే విప్లవాదమును రాజనీతిజ్ఞులు అపరాధముగా నెందుకు తలంతురు? అప్పటి రాజులు వీరల నెందుకు హింసించుచుండిరి? క్రీస్తును అపరాధిగా తలంచియేకదా మరణదండన విధించిరి. సుకరాతనకు విషమిచ్చి చంపివేసిరి గదా! మహాత్మాగాంధీని లెక్కలేనన్నిసార్లు కారాగారమున బడవేసిరే! వీరివాదములలో సత్యములేదా!

క్రీస్తును దేవునిగా భావించువారు మూడువంతులున్నారు. మనమందరము గాంధీగారిని దైవముగనే చూచుచున్నాము. కాని ప్రభుత్వవాదుల కెందుకింతభయము? 1921 లో ఇంగ్లాడు యువరాజుగారు బొంబాయిలో కాలుపెట్టిన వెంటనే మనదేశములో మహామహులందరు కారాగారములలో అడుగులు పెట్టినారు. ఇంతమంది మహాపురుషులను జైలులోనుంచి బలవంతముగా ప్రజల ప్రేమను హరించుటకై వచ్చుచున్నాడా? దీనికి సమాధానము చదువరులకే వదలివేయుదును.

మనమహాపురుషులు ఆంగ్లేయప్రభుత్వమునకు వ్యతిరేకముగా మాట్లాడియుండవచ్చును. కాని అందులో సత్యము లేదా? సత్యమైననింద అపరాధమగుచో, వారి దురాచారమునకు ప్రతిక్రియ విప్లవమే. ఈసిద్ధాంతము వారికి తెలియును. కనుకనే జాగ్రతపడిరి.

పద్ధతులు ప్రప్రథమమున నీతిరూపముగానుండి క్రమక్రమముగా నీతులై పోవును. ఈనీతులు అధికారులచేతులలోపడి ఇష్టమువచ్చినట్లు మారుచుండును. ఈమార్పులో దురాచారములు ప్రబలును. అప్పుడే విప్లవము ప్రారంభమగును. విప్లవముల యాదర్శమొక్కటే- ధర్మసంస్థాపనము.

విప్లవవాదమును జూచి శాసకులు భయపడుదురు. జనులేల భయపడవలెను? దీనికి కారణము పిరికితనము - మానవుల దుర్బలత్వము.

శాసనదుష్పరిణామమువలననే రాజకీయవిప్లవము ప్రారంభమగును. విప్ల కారుడు ఉదారుడై, వీరుడై, నిస్వా పరుడై, సత్యవంతుడై యున్నంతవరకు విప్లవము పవిత్రమైనదిగా నుండును. విప్లవములు వచ్చిన దేశములు శాశ్వతముగా కుదటపడియున్నవి. బలవంతముగా ప పాలింపబడు దేశములలో శాంతమన మాట రెండుపక్షములవారికిని లేదు.

రాజశాసనము ననుసరించి సైనికులు యుద్ధమునకు వెడలుదురు. [illegible]నాయ కుని యాజ్ఞప్రకారము భటులు సంచరిం తురు. అనగా సైనికులు రాజుకంటె బల హీనులనికాదు. రాజభక్తి చూ[illegible]టకె అట్లొనర్తురు. అట్టి భక్తని రాజు బలవం తముగా తీసికొనదలచుచో అంతకంటె మూర్ఖత ఏమియులేదు. కాని నేటివర కును రాజరికములో నీమూర్ఖత ప్రాకియే యున్నది. అప్పుడే విప్లవము ప్రారంభ మగును. గృహకలహములుకూడ బయల దేరును. ఇట్టి విప్లవముయొక్క ఉద్దేశ ము మార్పుచేయుటకాదు - బాగుప చుటయే.

విప్లవకారులమనసులు చాల శాం ముగా నుండును. అట్లే అధికారులుకూ నుండవలసియుండును. క్షమాగుణమునకె మించిన విప్లవము మరియొకటి లేదు అట్టి ప్రశాంతవీరుల నణగద్రొక్క య త్నించు రాజరికమునకు వినాశనమ తప్పదు.

న్యాయాధికారిగుండె కరిగిపోయింది — రోజలీని విడుదలచేసారు.

రోజలీ

(మొపాసా కథకు స్వేచ్ఛానువాదం)

అనువాదకర్త

కావలి శ్రీరామమూర్తి, బి. యే.

ఈ విషయంలో లాయర్లకీ, పోలీసులకీ, న్యాయాధికారికీ అర్థంకాని అగాధమైనసంగతి ఒకటి వుంది.

రోజలీ, 'వారంచో' దంపతుల ఇంటిదాసీ. వివాహంకాలేదు. తన యజమానులకు తెలియకుండా గర్భవతిఅయిన ఆమె ఒకరాత్రి తనకు పుట్టినపిల్లనుచంపి తోటలో పాతిపెట్టింది.

దాసీలకు, తమసౌందర్యం నశిస్తుందని భయపడే విద్యావతులకు గర్భనిరోధాలు. శిశుహత్యలు పరిపాటే ఈకాలంలో. అయిన ఈవిషయంలో అగమ్యగోచరమైన సంగతివుంది. పోలీసులు రోజలీ ఇల్లు తణిఖీచేసినప్పుడు చంటిపిల్ల బట్టలు —రోజలీ రెండునెలలు కష్టపడి కుట్టినవి— కనిపించాయి. అదికాకుండా పక్కనేవున్న ఓముసలమ్మ రోజలీకి సలహా ఇచ్చేది.

రోజలీ, తనయజమానులు ఇంట్లోవుండడం అసంభవం. వారు తప్పుదారులవైపు తొంగైనా చూడని ధర్మవేత్తలు. ఆ కేసువిచారణ రోజున 'వారంచో' దంపతులు కోర్టుకువచ్చారు. కొద్దోగొప్పో డబ్బున్నవారు. పలుకుబడి లేకపోలేదు. వారికి రోజలీపై చాలా కోపంవచ్చింది తమ ఇంట్లోవుండి ఇటువంటి అమర్యాదపు పనిచేసింది కదా అని. అధికారంవుంటే విచారణలేకుండా వురివేసేవారే వారి సాక్ష్యాలు రోజలీ హృదయాన్ని బల్లాలులా పొడిచాయి. వారు నానామాటలు అన్నారు బోనులో వున్న రోజలీని.

రోజలీ ఏకధారగా అలాఏడుస్తూకూర్చుంది. ఏమడిగినా జవాబు చెప్పలేదు. నిస్పృహతో పిచ్చెక్కి ఇలాటి దారుణకార్యం చేసిందని అందరూ అనుకున్నారు.

న్యాయాధికారి రోజలీచే మాటాడిద్దామని ఎన్నోసార్లు ప్రయత్నించాడు. ఆఖరికి నెమ్మదిగా తనహోదావదలి మానవుడై ఆమెను ఓదార్చి చెప్పమన్నాడు.

'ఈ చంటిపిల్లతండ్రి ఎవరు?' అని నెమ్మదిగా అడిగాడు. అప్పటివరకు ఆమె తనప్రియుడెవరో చెప్పలేదు. తనయజమానులకేసి ఒక్కసారిచూసి, 'తండ్రా! జోసఫ్. మా యజమానుని మేనల్లుడు.' అంది. ఆవారంచో దంపతులు తుళ్ళిపడ్డారు. ఇద్దరూ ఒక్కసారిలేచి, 'అది నిజంకాదు. అబద్ధమాడుతోంది' అని అరిచారు.

న్యాయాధికారిని వారిని మందలించి, 'జరిగిందంతా చెప్పు. నీకు న్యాయం కలుగుతుం'దన్నాడు. అప్పటినుంచి ఆమె తనహృదయంలోనున్న వేడినంత వెడలగ్రక్కుతూ, తనవిచారాన్ని వారిముందు వెలిబుచ్చుతూ ధారాళంగా మాట్లాడింది.

'అవును. జోసఫే కిందటేడు ఆయన మాయజమాని ఇంటికి వచ్చేరు వేసంకాలంలో. రెండు నెలలున్నారు. నాకేసిచూస్తూ, నన్ను పలుకరిస్తూ నవ్విస్తూవుండేవారు. మొదట్లో నేనేమీ అనుకోలేదు. నన్ను ప్రేమించానని, నాకంటె మంచిఅందగత్తె లేదని, తనకు నేను నచ్చానని చెప్పేవారు. నేను మాత్రం మాటల్లోకాని చేష్టల్లోకాని వారిప్రేమని దోహదంచేయలేదు. ఆయనంటే నాకిష్టమే. నేను ఒక్కర్తిని. నా అనేవారు ఎవరూ లేరూ. నాకష్టసుఖాలు చెప్పుకోడానికైనా ఎవరూలేరు. ఆయన నా

తోమాట్లాడుతుంటే నాకు సోదరుడు తిరిగి వచ్చినట్టుండేది.

ఒకనాడు సాయంకాలం, నిరాఘాటంగా మాటాడుకోడానికి చెరువుగట్టుతోటలోనికిపోదామన్నారు. సరే అని బయలుదేరేము. అది ఎలాజరిగిందో నాకు తెలియదు. ఆయన నన్ను కౌగలించుకున్నారు. నిజంగా నేను—లేను. లేదు. . .నాకు ఏడుద్దామనిపించింది. చల్లనిగాలి, చక్కనివెన్నెల. నేను ఒట్టుపెట్టుకొని చెపుతున్నాను. నాకేమీ తెలియదు. ఆయనకు కావలసింది ఆయన తేర్చుకున్నాడు. ఇలా మూడు వారాలు గడిచాయి. నేను ఆయన వెనకాతల ఎక్కడికైన వెళ్లేదాన్నే. నాతో చెప్పకుండా వెళ్ళిపోయారు. నాకు గర్భం కలుగుతుందని నాకు తెలియలేదు.'

రోజలీ గట్టిగా రోదించింది.

'నాస్థితిని మాపక్కింటి ముసలమ్మతో అంతాచెప్పి సలహాఅడిగాను. చంటిపిల్లకు బట్టలు సిద్ధంచేశాను. ఏరాత్రీ ఒంటిగంటదాకా నిద్రపోలేదు, బట్టలుకుడుతూ. నన్ను మాయజమానులు మానిపిస్తారని తెలుసు. ఆఖరిరోజుదాకా మానదలచుకోలేదు. నాకు పనిమానివేస్తే గతిలేదు. నాచంటిపిల్లకు డబ్బుకావాలికదా''

'అయితే నువ్వు ఆపిల్లను చంపదలచుకోలేదు మొదట?' అని అడిగాడు న్యాయాధికారి.

'లేదు' అనిజవాబు.

'ఎందుకు చంపావు?'

'చెపుతాను. ఒకనాడురాత్రి నేను వంటిల్లుకడుగుతున్నాను. కడుపులో నొప్పులు ప్రారంభమయాయి. ఆగచ్చుమీద అలాగే పడుకున్నాను. ఎంతసేపు పడుకున్నానో నాకే తెలియదు. . . నాపక్కని ఓపిల్ల వుంది. ఆముసలమ్మ చెప్పినట్టు అన్నీ చేసి పడుకోపెట్టాను.

ఇంతలో మళ్ళీనెప్పులు మొదలెట్టాయి. నిజంగా నేనుచచ్చిపోతున్నా అనుకున్నా. అప్పుడె చనిపోతే ఎంతబాగుండును! నేను పడినబాధ భగవంతుడికి తెలుసు. కొంతసేపటికి ఇంకోపిల్ల పుట్టింది. దీన్నికూడాతీసి పక్కమీదపడుకోపెట్టాను నెలకు మూడురూపాయల జీతంతో ఇద్దరుపిల్లల్ని పోషించడం సాధ్యమేనా చెప్పండి?. . ఒకదానితో నేను కష్టపడి తంటాలుపడగలను. బాబోయ్! ఇద్దరు. పైపెచ్చు అపకీర్తి. నాతల తిరిగిపోయింది. నేనేంచెయ్యాలో నాకే తెలియలేదు...ఆవిషయం నాకేంతెలుసు? నాతప్పేమన్నా వుందంటారా?

నేనేంచెయ్యను? నాఆఖరిదశ అనుకున్నా. తలగడా ఆపిల్లలముఖాలమీద పడేశాను, ఎందుకు చేస్తున్నానో తెలియకుండా. నేనేంచెయ్యను ఇద్దరితోటి. కిందపడుస్తూ పడుకున్నా. తెల్లవారుతోంది. ఆపిల్లలిద్దరు తలగడకింద దీర్ఘనిద్రపోయారు. ఇద్దరినీ వేరువేరుగా తోటలో పాతిపెట్టాను. ఆపిల్ల లేకోలసీ మాటాడుకుంటే సమాధిలో వాళ్ళ తల్లిని గురించి ఏమనుకునేవారో!

నాకు జ్వరంవచ్చింది. డాక్టరు వచ్చాడు. నిజస్థితిగ్రహించాడు. . . పోలీసులు . కోర్టూను అంతా. నేను నిజంచెప్పాను. మీరేంచేసినా సరే నేను సిద్ధంగావున్నాను.' అని ముగించింది.

వెక్కి వెక్కి ఏడుస్తూ రోజలీ కోర్టులో మూర్ఛపోయింది. [illegible]రంచో దంపతులు తలలు వాల్చుకున్నారు. న్యాయాధికారిగుండె కరగిపోయింది. రోజలీని విడుదలచేసారు.

గరిమెళ్ల సత్యనారాయణగారి గీతములు.

ఆంధ్ర రాష్ట్రం

నమస్తే సమస్తాంధ్రరాష్ట్ర
సమస్త శత్రుభీకర ప్రచండ సుప్రతాపమా!!
నిమిత్తరవార దురపవాద నీరదవిద్యుదాభ్యుత!!!
క్రమక్రమ ప్రవర్ధమాన కర్మశక్త్యుపేతమా !!

౧

మూడుకోట్లు మించినట్టి- వీరసుతులజూడుమా
ప్రచండదురము సలిపి రాష్ట్ర-విజయమంద జేయుమా
అఖండమైనవిజ్ఞానమ- హాబ్ధియందు దేల్చుమా
బ్రహ్మాండమంత కీర్తివంత- మగుచు వెలుగ
జేయుమా !!
నమస్తేమహత్తరాంధ్ర- విజయపతాకమా !!

౨

ఇప్పటికిని యిరుకందు ఎలమిగొలచి నారము
తప్పటడుగునొక్కసారి- ధరణిబెట్టి యెఱుగము
ముప్పమూడుచున్న కొద్ది-మోహరించి నెతులము
జయము తప్పదెపుడు స్వాతంత్ర్యవాత- జనులకంచు
తలతుము !!
నమస్తే సమస్తాంధ్రరాష్ట్ర విజయపతాకమా !!

౩

రెడ్డి వెలమ కమ్మక్షత్రియప్ర- చండశౌర్యము
సకలకార్మికగణకర్ష జన భూరిధైర్యము
నరనారీనైజసుగుణ- నమ్రమహౌదార్యము
నిరతము నీకర్పణముగ- నిడుట మహాకార్యము
నమస్తే సమస్తాంధ్రరాష్ట్ర విజయపతాకమా!!

౪

పోర్లమెంటు మొదలు సకల- ప్రపంచంబుచూడనీ
బోర్లదోయగోరునట్టి- బుద్ధియెల్ల మాడనీ
జగము- సార్లాయగుదాక మేము-సమరమింకవీడము
పరులు పోర్లవలెను- పుచ్చెపట్టి వేడము !!
నమస్తే సమస్తాంధ్రరాష్ట్ర విజయపతాకమా !!

౫

జయముజయముజయమటంచు- జగమదెల్ల మ్రోగనీ
రయముతగ్గి మాడలోప- రాభవమున మాగనీ
దోపిడులును దొంగయెత్తు- లున్న వేగ తొలగనీ
ఆంధ్రమహాజన సభాప్ర- భావమెన్నడు వెలుగనీ
నమస్తే మహత్తరాంధ్రరాష్ట్ర విజయపతాకమా!!

మేలుకొలుపు

ప్రాతఃకాలమిదిగో- ప్రార్థింప వేళయ్యె
ప్రాచీనాంధ్రదేవిఁ గనుడీ
ప్రీతిచేతులుమోడ్చి- వీరత్వమును పొంది
పోరాడవలె వేగరండి- ఆంధ్రులారా-'ప్రా'

౧

జాతీయతామహా- సాంద్రవీచికల్వాలె
జగమెల్ల బ్రవహించుచుండె
వాటి- ప్రళయజ్వాలలుమార్చె- బహువిక్రమశక్తి
పరిషవిల్లును మీలోలెండి- వేగరండి-'ప్రా'

౨

భారతదేశంబంతా- ఒకతట్టుకాదనే
భావమిప్పుడు బాగావెలిగే
బహుచేటికలతోడ- పరినిష్ఠితంబైన
బాలాసుందరి పోల్కి చెలగె-'ప్రా'

౩

రాష్ట్రాలుబంకొంటి- రాసుకొని బలసేటి
రాగతనము మానవలెను
న్యాయంబు పై తపు-లాభంబు పై దృష్టి
నాశమౌ చుమ్మాడవలెను-'ప్రా'

౪

లేమి యజ్ఞానంబు- లోభంబు రోగంబు
లేవజాల మూల్గవలెను
భాసురప్రపంచ- శాంతికంతటికిన్ని
మనమే మార్గము చూపవలెను-'ప్రా'

౫

కొన్నిసభలలాగ- ఆంధ్రమహాసభ
అల్పాశయపు గూడు కాదు
మిన్నంటే భావాలు- మేళంబుగా మ్రోగ
జేసేటి దిట్టమౌ జోదు-'ప్రా'

'అయ్యో! వెర్రితల్లీ అని ఒకదూకుతో చంకలోకి తీసుకున్నాను.'

మాయింట్లో రౌండుటేబిలు

పిల్లలుగల ఇళ్లల్లో సాధారణంగా
జరిగే సామాన్యమైన కథ.

రచయిత్రి:
శ్రీమతి బులుసు ప్రకాశమ్మ

తీరా లెక్కడుదునుకి ఠంగ్, ఠంగ్, మని ఎనిమీదిగంటలూ వినపడ్డాయి. అందరూ అన్నాలకి వచ్చారు. 'చిట్టి' రాలేదు. రెండుమూడుకేకలు వేశానుకూడా! పలికితేనా! అన్నంచల్లారిపోతోంది. వస్తోందిగదా అని అందరితోపాటు తీరా వడ్డించేశాను. పెరుగుతోటేనా! లేదా? అని సాయంత్రం రెండు, మూడు, మార్లేనా అడిగింది. వంటచేస్తూంటేవచ్చి అప్పడాలు తనకు రెండుకావాలని మరీ మరీ చెప్పింది. 'సినిమా' టైమ్‌కూడా అయిపోతోంది. అన్నానికి రాదు.

'కృష్ణలీల' మావూరు వచ్చినప్పట్నుంచి, మాయింట్లోకి చిట్టితెస్తూవున్న పేపర్లు రమారమి ఓదస్తా అయివుంటాయి. రోజూ సినీమాకు వెడదామని వేధిస్తోంది, కొంచెం జనం రద్దీతగ్గేక వెడదామంటే సినీమానుంచి మొదటి ఆటకువెళ్లి తిరిగి వస్తూవున్నవాళ్లల్లోంచి తనచూపుకు లెఖ్కకు లొంగినమటుకు లెఖ్ఖపెట్టి 'అమ్మా' ఈవేళ 11, 23, యీకొంచెమే వెళ్లేరే! ఈవేళ వెడదామా! అంటూ ఒక్కలాగ వేధిస్తూంటే, దానిబాధపడలేక ఈవేళ యింట్లో అంతాబయలుదేరి యేదో మన ముద్దుకూడా చెల్లించినట్టే తీరిపోతుందని వెళ్లడానికి నిశ్చయంచేసుకున్నాము. తీరా! సమయానికి కథానాయకే కనపడదు. ఆఖరికి మాలక్ష్మన్న లేచి యిల్లు నాల్గుమూలలాతిరిగి కనపడలేదనివచ్చి తన పీటమీద కూర్చున్నాడు. దానితో మాకు కొంచెము కంగారు కలిగింది. పోనీ!

నేనుకూడా వెళ్లిచూద్దమంటే మడికట్టుకున్నాను మరి. యింకా మాఅత్తగారు ఫలహారం చేయలేదు. ఆవిడ అసలే అనుమానం మనిషి! కొత్త యెవరేనా అల్లా నడిస్తేసరి 'తగలలేదు కదా' అంటుంది. 'నా ఫలారం కొందే పిల్లనిముట్టుకోకు' సుమా అనికూడా? అంటుంది. అల్లాంటప్పుడు యెల్లాగ యివతలికిరాను! ఏమీ తోచలేదు. 'ఇంతట్లో మావాళ్లు యిరుగు పొరుగు యిళ్లన్నీ గాలించివచ్చారు. 'ఎక్కడాలేదు:' ఇదే కబురు,! 'ఆవిడకొప్పడితే పడిందని నేనుకూడా ఓమాటువీధిలోకెళ్లి యింట్లోకి వచ్చాను.' చీకటి రాత్రిళ్లుకూడాను! 'అందుచేత నాకు కంఠం గంభీరంగావున్నా కళ్లుమాత్రం వుండడం లేదు.' మా 'రాము' చాకొక్కతోడుకొ్కని యింకో రెండువీధులు వెతికి వస్తానన్నాడు.

ఇదిగో 'నేను సినిమాకువెళ్లి పోతున్నాను' అంటూ ఓమాటు వీధి చివరకు మమ్మల్ని బెదరిస్తూవెళ్ళడం అడ్పాడప్పుడు మాచిట్టికి అలవాటు. ఒకవేళ అలాగే యింకాస్తదూరంవెళ్లి తప్పిపోయిందేమో! అంటూ, నేను!, అయ్యో! 'నీకు పిల్లఖంటే అశ్రద్ధే' అంటూ మాఅత్తగారూ! యిల్లాతలోనూటా అనుకుంట్లా మొత్తానికి యింట్లోవాళ్లమంతా వీధి[illegible]జేరాం! అప్పుడు మాకంటపడ్డ ఏవస్తువా[illegible] మా చెవినిపడ్డ యేధ్వనీ, కూడా మాఆలోచన తీసుకోకుండా వృధాపోలేదు. మెల్లిమెల్లిగా యిరుగుపొరుగు వారొక్కరొక్కరే ఏమిటంటే యేమిటంటూ[illegible] గవడం మొదలుపెట్టారు. ఎవరికి తోచిందివారు తలోమాటా సాగించారు. అయ్యో! సాయంత్రం మాచానమ్మా! ఇందాకా మాయింటికి వచ్చిందమ్మా! అంటూ రేమేమో చెప్పడం మొదలుపెట్టారు. అసలే మనసుతోచక కొట్టుకుంటూంటే అలాంటప్పుడు యీసోదులు మరింత తలనొప్పి పుట్టించాయి; కర్మంచాలక యేమన్నా యీ చికాకులో నోరుజారిందా యిహ కోపాలు, బాడింపులు, తంపులు. తరం కాదు. మహాతమకేగో అగౌరవంజరిగిందన్నట్టు. 'అయ్యో చిలకలాటిపిల్లమ్మా'

అని ఒకరు, 'వస్తువులేమైనాపున్నాయా?' అని ఒకరు అదేవస్తుంది మరేంభయము లేదమ్మా, అని ఒకరు, అంటూంటే పిల్ల కనుపించక, యేమీతోచక యిదవుతుంటే నాకు, వీళ్ళమాటలు యేమర్థమవుతాయి! కాస్తయినా ఆలోచనవుంటేనా! వీళ్ళకి.

ఇంతలో కేమా 'రాము' గదిలోంచి అమ్మాఅని పిలిచిన పిలుపు వినబడింది. ఆ! ఆ! అంటూ ముందు నేనూ వెనక మిగిలినవాళ్లూ ఒక్కమారుగా యింట్లోకి పరుగెత్తాము. ఏం! ఏమంచంలోనైనా వుందా! ఎక్కడ! ఏంచేస్తోంది! ఏది అని ఒకటే ప్రశ్నలు. వాడిమాట మేం వింటేనా!

ఇంతలో 'ఈబల్లమీదచూడు, పూపెట్టుకునే గాజుగోలెం, యెవరో క్రిందపడేశారు. నిష్కారణం బద్ధలైపోయింది. యెంతోబాగుండేది. ఎవళ్లుచేసిన పనియిది' అన్నాడు, దానితో జరిగిన సంగతి అందరికీ బోధపడిపోయింది.— యిక్కడ ఏదో పరిశోధించ బోయిందో! తనదేదో ఒకబొమ్మని యీబల్లమీదపెడితేగాని, దానికితగిన గౌరవంజరగడం లేదని పెట్టబోయిందో! బల్లవోరిగి ఆ గాజు కాస్తా ముక్కలైపోయింది. చూస్తే కొడతారనేభయంచేత యెక్కడో దాక్కుంది. పాపం! ఆలేతమనస్సు! యెంతభయపడిందో! ఆక్షణాన్ని గాజుదికిందపడగానే యెంత అదిరిందో! యేవేపునుంచి యెవరు పెద్దాళ్లువచ్చి చూస్తారో అని తర్వగా పారిపోడానికి యెంత తొందరపడిందో! వుంచిదేదోపాడు చేశానని నొచ్చుకొని కూగ్రావుంటుంది.

అయ్యో! వెర్రితల్లీ! అసలాబల్లే, అస్తవ్యస్తపుది.

ఓమాటెవరో ప్లీడరుగా రోకాయన ఒకటి రెండేళ్ళలో తనకేదోపెద్దవుద్యోగం అయ్యేటట్టు కనపడటంచేత ఇప్పటినుంచీ జాగ్రత్తపడదామని తన సామానులు యెవళ్ళద్వారానో వేలంవేయిస్తూంటే చూడ్డానికి వెళ్ళినమావాళ్లు ఉట్టి చేతులు వూపుకుంటూరావడం తమ ఆత్మగౌరవానికిలోటనిచెప్పి అరుదూపాయిలకు యీబల్లపాడి తమ వెనకాలేపట్టించుకు మరీ వచ్చారు. కొంచెం వెయ్యి ఆనిస్తేసరి వొరుగుతుంది. అసలు ఖరీదైనవస్తువ దీనిమీదపెట్టడం మాదేతప్పు: దానిని అన్నపాపం ఏమిటి! ఇల్లా అనుకుంటూనే యిప్పటికి నాలుగైదు మంచివి చక్క చక్కటివి ఆబల్ల పాలుచేశాం. మాబల్లకు చుట్టూనలుగురు నాలుగువేపులా కూర్చుని చేతులు మెల్లిగా ఆనించి రౌండుటేబిలు కాన్ఫరెన్సుజరపవలసిందేగాని! విడివిడిగాకుర్చున్నామా యేపాటి చెయివేసినా తలతప్పి తనమీదవి క్రిందికి తోసి కోపగిస్తుంది మాబల్ల.

లండనులో, గాంధిగారు వెళ్ళినప్పుడు జరిగిన రౌండుటేబిలు కాన్ఫరెన్సులో అయిన తీర్మానాలు అమలులోకి రావడంలో యే అభ్యంతరాలువున్నా మాటేబిలు తీర్మానాలుమాత్రం మర్నాడు అమలులో పెట్టకపోతే మాగాంధిగారు అన్నానికిరాక సత్యాగ్రహం ప్రారంభిస్తా

డు. (మాచిన్నవాడిపేరు గాంధిలెండి.) వాడితీర్మానాలు తరచు చాక్లెట్లని గురించో, చిన్న సైకిలునిగురించో అయి వుంటాయి. మాయింట్లో తరచు యీ రౌండు టేబిలు కాన్ఫరెన్సులలో 10,11 వరకు ప్రపంచమందలి అన్నిబాపతుల వాంశములు చర్చింపబడుతూ వుంటాయి. ఓః! యుద్ధాలేమిటి, సారస్వతాలేమటి, సంగీతాలేమిటి అన్నీన్నీ. ఈ అసలు సంగతి (బల్లస్వభావం) - తెలియనిది గనుక తన తప్పేయేదో జరిగిపోయిందని, పాపం బెదరిపోయి యెక్కడో దాక్కుంది చిట్టి! 'యింతలో మాఅత్తగారు అందు కుంది' 'నేనెల్లాగా అనుకుంటూనే వున్నాను. ఈకొంపలో ఒకవస్తువైనా మంచిది దక్కదని! ఆకాశీలోయేమో, మంచివంటూ అందరూ కొనుక్కుంటూంటే, పోనీ పిల్లలున్నకొంపగదా అని పడణాలెట్టి నేనూ ఒకటి కొనుక్కొచ్చాను. ఈసన్యాసికొంపలో దక్కనిస్తారా! చిల్లరలేకపోతే సోమిదేవమ్మని మూడుఅణాలు బదులిమ్మంటే ఝూమాలోచించి మరీ యిచ్చింది. అయినాగాని పిల్లలున్నయింట్లో మస్తాబు లెందుకమ్మా! నేను తెలియక అడుగుతాను! ఆపెట్టెలోది దానిలోనే వుండనియ్యవే, అమ్మా! అంటే గిజామన్నా విన్నావా! నాకేం అనుభవించండి! రోజుకొకటి కొనుక్కొండి! సరే దానమ్మకడుపు యిదాయిరిగాని యిప్పుడు పిల్లసంగతేమిటే!' అన్నారు. ప్రస్తుతానికివచ్చాము! యెక్కడ చూద్దామంటూ మొహాలు చూసుకోవడం మొదలెట్టాం. ఇంతలో దోమ తెరవేసిన మంచంలోనుంచి యేదో కొంచెముధ్వనివచ్చింది. ఇప్పటికి దానిమీద ౫, 6 సారులైన చూచివుంటాం! పొద్దస్నే అన్నిపక్కలూ, తలగడాలు, పరుపులూ, దానిమీదపేర్చి దోమతెరకప్పి వుంచడం అలవాటు ఏమిటూ! యిది చాలాసార్లుచూశామే అనుకుంటూ మళ్లీ చూస్తే యేమీలేదు. తలగడాలుమాత్రం చిందరగా వున్నాయి.

ఇంతలో మాగాంధి నిద్దరోస్తోందంటూ ఓళాలువాలాగాడు! ఏముంది! చిట్టి మామాటలన్నీవింటూ ఓమూలనవ్వు,! ఓమూల యేడుపూ,! కళ్లు నులుపుకుంటూ తలగడా చాటునుంచి తలయెత్తింది. నాకు మడిబట్ట అన్నజ్ఞానమే పోయింది. అయ్యో! వెర్రితల్లీ అని ఒకదూకుతో చంకలోకి తీసుకున్నాను.

ఒసేవు దాన్నికొట్టకు సుమా! 'నన్ను చంపుకు తిన్నట్టే సుమీ' అంటూ మా అత్తగారు కళ్ళనిండా ప్రేమతో చేతులు జాపింది. ఎందుకంటే! చిట్టిది ఆవిడపేరే.

ఆరుయేండ్ల ఆడబిడ్డకు పిల్లపుట్టిన కేసుఒకటి రికార్డు అయివుంది.

కృత్రిమపద్ధతితో పిల్లలు

కాని పుట్టేవన్నీ మగవేపుడుతున్నాయి. స్త్రీ అండంలోనే కొత్తప్రాణిని సృష్టించడానికి కావలసిన పరికరాలన్నీ అమరివున్నాయి. అయితే ఇక పురుషుని వీర్యంవల్ల సాధితమయ్యే పరమప్రయోజనంఏమిటి ?

(విజ్ఞాన విషయక వ్యాసము)

రచయిత :

ఆంధ్ర రంగారావు, యల్. ఐ. యమ్.

పుట్టినప్పుడు ప్రతిస్త్రీశిశువు ఒకలక్ష అండాలు కలిగివుంటుందనీ, ఆఅండాలన్నీ అండాశయాలనబడే రెండు సంచులలో భద్రపరుపబడి వుంటాయనీ, ఈ అండాశయాలు రెండూ గర్భాశయానికి ఇరో ప్రక్కా వుంటాయనీ, అండాశయనాళము వల్ల ఆ అండాశయాలు గర్భాశయంతో సంబంధపడి వుంటాయనీ శాస్త్రజ్ఞులు చెపుతారు. ప్రారంభదశలో ఈ అండాలు స్తబ్ధులు. విశేషమైన మార్పులకులోనైన పిమ్మట కాని ఇవి మానవాకారాన్ని పొందడానికి ఫలవంతంకావు. లోను కావలసిన మార్పులు తీవ్రతరమైనవి. వానిని పరీక్షలపరంపర అనవచ్చును. ఆపరీక్షలలో నెగ్గుమావచ్చిననే తప్ప లేకపోతే అవి నాశనము కావలసినవే. తీవ్రతరమైన అపరీక్షలకు తట్టుకోలేక ఎన్నో అండాలు నశించిపోవును. కాగా లక్ష అండాలతో జీవితాన్ని ప్రారంభించిన స్త్రీ నాలుగువందల అండాల్ని మాత్రం పక్వదశకు తీసుకు రాకలుగుతుంది. పురుషుని వీర్యమువల్ల సారవంతముగా చేయబడ్డానికి ఒకానొకస్త్రీ జీవితంలో ఆమె గర్భాయనాళంలోను, గర్భాశయంలోను ఎప్పుడు కాని సంచారమొనర్చే అండాలు సుమారు నాలుగువందలు మాత్రమే.

ఈ అండాలు సూక్ష్మాతి సూక్ష్మాలు అయివుంటాయని మనం సులభంగానే ఊహించుకోవచ్చు. అవి ఎంతో చిన్నవి. నూటయాభై ఆఅండాల్ని తెచ్చి ఒక పంక్తిగా వుంచినచో అవి ఒక అంగుళం పొడుగైనా వుండవు. కాని అందులో ఒక్కొక్కటి మానవవిగ్రహనిర్మాణానికి కావలసిన శక్తిసామర్థ్యాల్ని కలిగి వుంటుంది. పాశ్చాత్యశాస్త్రవేత్తలు ఈ అండాల ఉనికిని కనుగొని ఒకశతాబ్ది అయినది. నాటినుంచికూడా మానవవిగ్రహనిర్మాణానికి కావలసిన శక్తిసామర్థ్యాలన్నీ అవి ఎట్లు కలిగి వుంటాయనే తీరని సమస్య ప్రజాసామాన్యాన్ని ఆశ్చర్యచకితంగా చేస్తూవుంది.

మొదట్లో ప్రతిఅండంలో స్త్రీరూపముగాని, పురుషరూపముగాని సూక్ష్మాంశలో నిక్షిప్తమై ఉండినదని నమ్మినారు. కొందరు శాస్త్రవేత్తలు ఈసూక్ష్మాంశలో కరచరణాద్యవయవములను కూడా గుర్తుపట్టినట్లు ప్రకటించారు. వాటి ఫొటోలు ప్రచురించడం తరువాయిగా ఈవాదం బాగాప్రచారంలోకి వచ్చింది. కాని కాలక్రమాన్ని ఈవాదంలోగల నిస్సారాన్ని అందరూ గ్రహించారు.

మనం ఆఅండంలోనుంచి వచ్చినమాట నిజమే. కాని ఎముకలు, నెత్తురు, కండరములుగల ఈ ఆకారంలో సూక్ష్మాతిసూక్ష్మంగా నైనా మనం అందులో వుండలేదు.

యీసత్యాన్ని కాలక్రమాన్ని అందరూ ఆకళించారు, అంగీకరించారు. ఎముకలు, నెత్తురు, కండరాలుగల మనఇప్పటి రూపంలో కాక వీనిని అన్నిటినీ అనంతరకాలంలో పెంపొందించే ఏదో ఒక అనిర్వాచ్యశక్తిగల రూపంలో మనం ఆ అండాలలో దాగియుంటిమి.

అయితే ఈఅండాల్ని స్త్రీ ఆమె శరీరంలో ఆమె జీవితకాలంలో ఎప్పుడు పరిపక్వంచేయడానికి ప్రారంభిస్తుందో మనం చెప్పలేము. అట్లు పరిపక్వం కావడానికి ప్రారంభం ఏకారణంచేత అవుతుందో కూడా మనం చెప్పలేము. ఆమె జీవితంలో మిక్కిలి చిన్నతనంలో ఈ పని ప్రారంభం కావడంమాత్రం సత్యం. స్త్రీ సమర్త ఆడడానికి చాలకాలానికి పూర్వమే ఆమెశరీరంలోని అండాలు పరిపక్వం అయి పురుషవీర్యంచేత సారవంతము కావడానికి సంసిద్ధమౌతాయి. స్త్రీశిశువుల అండాశయనాళాలలో ఇట్ల పరిపక్వమైన అండాలు శాస్త్రవేత్తలచే కనుగొనబడినఘట్టాలు అనంతరగావున్నాయి. ఇంతమాత్రమే కాదు. సమర్త ఆడని ఏడు ఎనిమిదిఏండ్ల ఆడబిడ్డలకు గర్భధారణం జరిగింది. ఆరుఏండ్ల ఆడబిడ్డకు పిల్లపుట్టిన కేసుఒకటి

పాశ్చాత్యదేశపు ఆసుపత్రిలో రికార్డు ఐవుంది. మరిఒక కేసులో ఒకస్త్రీ ఇరవై ఒక్క ఏళ్లునిండక పూర్వమే అమ్మమ్మ (మనమల్ని ఎత్తి) అయింది. ఇట్టి విషయాలు అసత్యాలుగా కనిపిస్తాయి. కాని ఇంగ్లాండురాజుల్లో ఒకడైన రెండవ రిచ్చర్డు ఫ్రెంచిరాజుఏడేళ్ళకూతుర్ని రెండవభార్యగా స్వీకరించడమూ, మరికొద్దిరోజుల అనంతరం ఆమె వెస్టుమినిస్టరు యాబీలో మహారాణిగా పట్టాభిషిక్తురాలు కావడమూ చరిత్ర వేయినోళ్ళతో చాటుతూవున్నది. మరి ఒక సంగతి. స్త్రీ ప్రథమరజస్వల అయేసరికే ఆదిలో ఆమెలో వుండిన లక్షఅండాలలో డెబ్బయివేల అండాలు నాశనాన్నిపొందుతాయి అని శాస్త్రవేత్తలు కనుగొని ఉన్నారు. సమర్తకాలమునాటికే లక్షఅండాలు ముప్ఫయివేలవరకు తగ్గిపోతాయి. సమర్తకు చిరకాలానికి పూర్వమే స్త్రీలఅండాశయంలో అధికమైన మార్పులు జరుగుతూవుంటాయని ఇందుమూలంగా నిర్ధారణ అవుతూన్నది

కాని స్త్రీయొక్క అండాన్ని పక్వదశకు తేవడానికి ప్రారంభించి అది సారవంతమగుటకు తయారుచేసే విధానాన్ని కలిగించేది ఏది? అది సమర్తకు పూర్వమే ప్రారంభమవుతుంది కాబట్టి పలువురు తలచేటట్లు అది రజోదర్శనంతో ప్రారంభమౌతుందనడానికి వీలులేదు. కాని రజోదర్శనం అయిన తరువాత మాసక్రమాన్ని జరిగే ఋతుస్రావములో దానికి తప్పని సరిగా సంబంధమున్నట్లుకూడా స్పష్టమే. స్త్రీఋతుమతి అవడానికి పూర్వం ఈఅండం పక్వమై బయలుపడునని కొందరు, ఋతుమతి అయినసమయంలో బయలుపడునని కొందరు, నెలసరి ఋతువు నిలచిన పిమ్మట బయలుపడునని కొందరు చెపుతారు. చివరివాదం ప్రస్తుతంలో బహుజనాంగీకారాన్ని పొందిందిగా వుంది. గర్భవతి వైద్యునిసలహా అర్థిస్తే అతడు ఈవిధానంలోనే ఆమె గర్భధారణ కాలాన్ని నిర్ణయిస్తాడు. తుదిసారి ఆమె ఋతుమతిఅయిన తరువాతివారమున ఆమెకు గర్భధారణం జరిగినట్లు డాక్టరు నిర్ణయించి ఆమె ప్రసవకాలాన్ని లెక్కవేసి తేల్చుకుంటాడు.

కామోద్రేకం, ముఖ్యంగా సంభోగం, కూడా అండమును ఆకర్షించి అది సారవంతం కావడానికి తోడ్పడుతుంది. ఒకచిత్రమైనకేసు రికార్డు అయివుంది. ఒకస్త్రీ తన ఇరవయ్యోఏట పెళ్ళిచేసుకుంది. నలభైఏళ్లు వచ్చేవరకు సంభోగసమయంలో కామవాంఛ, కామభావం ఆమె పొందనేలేదు. అందుచే ఆమెకు పిల్లలుపుట్టనేలేదు. ఇల్లా ఉండగా నలభైఏళ్ళు నిండినతరువాత ఒకసారి ఆమెజీవితంలో మొదటిసారి ఆమెకు కామవాంఛ, కామభావం (Orgasam) కలిగాయి. కారణంగా ఆమె గర్భవతి అయింది. తిరిగి ఎప్పుడూ ఆమెకు ఇట్టి కామవాంఛ కలగలేదు. తిరిగి ఎప్పుడూ ఆమెగర్భవతిన్నీ కాలేదు. కామోద్రేకం స్త్రీఅండాన్ని రేపి సారవంతం చేయడానికి ఆకర్షించవచ్చుననే విషయానికి ఇదో నిదర్శనమే కాని ఇది సామాన్య సిద్ధాంతంగా అంగీకరింపకూడదు. ఏమంటారా? ఎట్టి కామోద్రేకాన్ని కాని పొందకుండానే పలువురు స్త్రీలు పలువురి పిల్లల్నికన్నారు. ఆతల్లులుఅందరూ సంభోగానికి పూర్వం కాని, సంభోగసమయంలో కాని, సంభోగానంతరం కాని తాము ఒకసారికూడా ఎట్టి కామోద్రేకాన్నికాని, కామభావాన్ని కాని పొందలేదని చెపుతూవున్నారు.

మరి రెండువిషయాలు పరికిస్తే అండములు పరిపక్వమై బహిర్గతం కావడానికి ప్రత్యేకకారణాలు ఏమీలేవని నిర్ధారణ చేయవచ్చు. ఏమంటారా? ఏకకాలమందు రెండు, మూడు; నాలుగు అండములుకూడా బయలు వెడలడం అవి ఏకకాలంలోనే పురుషవీర్యసారాన్ని గ్రహించడం జరుగుతుంది. స్త్రీఅండం బహిర్గతం కావడానికి ప్రత్యేకకారణాలు ఏమీ లేవనడానికి మరిఒక నిదర్శనం ఏమంటంటే ఒక అండం బహిర్గతంకావడం పురుషవీర్యసహాయంతో అది సారవంతంకావడం జరిగి అనగా స్త్రీ గర్భవతి అయి నెలసరి ఋతువు నిలిచిపోయిన పిమ్మటకూడా కొంతకాలానికి మరిఒక అండం బయలుపడడం స్త్రీ తిరిగి గర్భవతికావడమూ అనగా గర్భంమీద గర్భం ధరించడమూ జరుగుతుంది. ఇల్లాంటిది చాలా అరుదుగానే జరుగుతుంది. కాని మనవాదానికి ఇదిఒక ఉపబలం, దీనినే శాస్త్రవేత్తలు (Super- foetation) అంటారు.

తేలిన సారాంశమేమిటి అంటే, అప్పటప్పటికి అండములలో కొన్నికొన్ని పక్వం అవుతూ అండాశయములోనుంచి బయటికి వస్తాయి. పురుషవీర్యాన్ని అన్వేషించుకొంటూ గర్భాశయనాళం ద్వారా స్త్రీగర్భాశయంవైపు ప్రయాణంచేస్తాయి. ఈఅండములలో చాలావాని అన్వేషణ వ్యర్థమైనదే అవుతుంది. అవి నిరర్థకంగా నాశనాన్ని పొందుతాయి. యౌవనప్రాదుర్భావతైనా అవివాహితలుగా వుండేవారల, బ్రహ్మచారిణులుగావుండే వితంతువుల, జన్మనిరోధకములైన సాధనాలు మందులు ఉపయోగించే స్త్రీల, గర్భాశయం (Womb) వ్యతిక్రమస్థితిలో వుండే స్త్రీల అండాశయములనుండి వెలువడే అండములు ఇట్టి నిరర్థకనాశనాన్నే పొందుతాయి. మనము ప్రస్తుతంలో ఇట్టివారినిగూర్చి ఆలోచించడంలేదు. మనం ప్రస్తుతం ప్రస్తావించే యౌవనవతి, వివాహితఅయి భర్తతో మామూలు కాపురంచేస్తూ గర్భధారణకు అన్నిఅవకాశాలుగల స్త్రీనిగూర్చి మాత్రమే.

స్త్రీఅండం పురుషవీర్య సాహచర్యాన్ని పొందడానికి స్త్రీ గర్భాశయంవరకూ ప్రయాణం చేయవలసిన అవసరంలేదు.

పురుషుని వీర్యకణం తన్ను స్త్రీ అండం ...చ్చి ఆహ్వానించాలనే మర్యాదకు నిల...డదు. స్త్రీగర్భాశయం (Womb) లో ...నకోసం స్త్రీ అండం కాసుకుంటూ ...ండకపోతే అండాశయనాళ ముఖ ...ద్వారాన్ని నిర్దేశించి అక్కడకు పరుగె...త్తి వస్తూవుండే అండాన్ని కలుసుకోడా...ని సర్వసన్నాహం చేస్తుంది. సాధార...ణంగా అండాశయనాళంలోనే వీర్య...కణం అండమును కలుసుకుని అక్కడే ...దాన్ని సారవంతం చేస్తుందనీ, ఈపని సాధారణంగా గర్భాశయంలో జరగనే ...జరగదనీ పలువురి శాస్త్రవేత్తల మతం. అక్కడ సారవంతమగుతుంది అనేది ...అంత ముఖ్యంకాదు. ఎక్కడ సారవంత...మైనా అండం మామూలుగా గర్భా...శయంలోకి ప్రయాణంసాగించి దానికి ...కాగాహత్తుకొని మానవరూపాన్ని పొం...దడమునకు కావలసిన వివిధపరిణామా...న్ని పొందడమే ముఖ్యం.

స్త్రీఅండంలోనే కొత్తప్రాణిని సృ...ష్టించడమునకు కావలసిన పరికరాలన్నీ ...అమరివుంటే ఇక పురుషునివీర్యంవల్ల ...సాధితమయ్యే పరమ ప్రయోజనంఏమిటి? ...వీర్యకణం చేసేపనిలో ముఖ్యమైంది అం...డమునకు అదిచేయవలసిన పనివిషయం...లో చురుకుపుట్టించడమై వుంటుందని ...గ్రహించవచ్చు. ఈచురుకు పుట్టించడం ...అండమును తాకో, కుట్టో చేస్తుందో, లేక అండంతో కలిసి కొత్తరసాయనిక పదార్థాల్ని ఉత్పత్తిచేయడంచేత చేస్తుందో అనే విషయాన్నిగూర్చి ప్రపంచంలో వివిధప్రాంతాలలో శాస్త్రవేత్తలు తీవ్రతరమైన శాస్త్రపరిశోధనలు చేస్తూవున్నారు. యీసమస్యను విడదీసి విషయంతేల్చడానికి మానవుల అండములతో వీర్యకణాలతో పరిశోధన సాగించడం సాధ్యంకాదు. చిన్నజంతువుల అండములతో వీర్యంతో సాగించిన పరిశోధనల వలన అద్భుత ఫలితాలు తెలియవచ్చేయి. కప్పలు, చేపలు మొదలయిన జంతువుల అండములకు వాటిని గుండుసూదులతో పొడిచినంతమాత్రంచేతనూ, ఆ అండములువుండే ద్రవాల ఉష్ణస్థితిని హెచ్చించడం చేతనూ, ఇట్టివే అయిన మరికొన్ని చిన్న ఉపాయాలచేతనూ చురుకు పుట్టించి అవి సారవంతమయేటట్లు చేయడమునకు సాధ్యమైంది. కాని పలు పరిశోధనలలో యీవిధంగా ఆ అండం పొందిన ప్రాణం అంతా అదీ అటూ ఇటూ కొంతసేపు తన్నుకోడంతోమాత్రం సమసిపోయింది. కప్పలవిషయంలో మాత్రం శాస్త్రజ్ఞులు సాగించిన యీపరిశోధనలు కార్యకారులుగా ఉండినాయి. గుండుసూదితో గుచ్చినంతమాత్రంచేతనే కప్ప అండమునకు చురుకుపుట్టి ప్రాణశక్తికలిగి కాలక్రమాన్ని అది పెద్ద కప్పగా తయారుఅయింది. అది సరిగ్గా ప్రకృతిలో సహజపరిస్థితుల్లో పుట్టిన కప్పలాగే వుంది. యీపరిశోధనవల్ల ఒక విచిత్ర విషయంమాత్రం బహిర్గతమైంది. యీకృత్రిమ పద్ధతిలో పుట్టిన జంతువులన్నియు మగవికానే వుంటూవున్నవి. సహజ పరిస్థితుల్లో పుట్టి పెరిగినా అనగా ఆజాతి స్త్రీపురుషసంయోగంచేత పుట్టి పెరిగినా అవి మగవియే అయివుండునా? మనం సారాంశం ఏవిధంగా తేల్చుకున్నా కృత్రిమపద్ధతిలో ఒక్క ఆడజంతువుకూడా పుట్టింపబడలేదనుట విశేషవిషయం.

ఇంతవరకు వెడలిన తెనుగుఫిల్ములలో సారధివారి 'మాలపిల్ల' మేటి.

మాలపిల్ల టాకీ

ప్రకృతిదృశ్యాలు అత్యంత సుందరములు —
పాత్రధారణము, పోషణము మహనీయము —
తెనుగునాట వెలసిన ప్రశస్త ప్రథమ చిత్రము—

సారధివారి 'మాలపిల్ల'ను యిదివరకు బాలయోగిని తీసిన మోషన్ పిక్చర్సు కంబైన్సు స్టూడియోలో తయారుచేసిరి.

కెమెరామేన్ శైలేన్ బోసు అను బెంగాలీ బాబు. ఫొటోగ్రాఫీ అతని నైపుణ్యంవల్లనో లేక ఆంధ్రదేశమందలి ప్రకృతి దృశ్యముల గొప్పదనమువలననో అత్యంత ప్రశంసాపాత్రముగా వున్నది. ఇందు ప్రకృతిమాత యిచ్చిన రమ్యదృశ్యాలను కథకు అనుగుణ్యంగా చక్కగా అమర్చి తీశారు. మెట్ట మీది కృష్ణాలయము, బెల్లంవంట చేసే విధానం, చెరుకుతోటలు, చామతోటలు, కలువకొలను, నాయికా నాయకులను ఒక కొండశిఖరం మీద ఎక్కించి ఆకాశంలో తారాచంద్రులులాగ చూపించడం యింకా ఎన్నో దృశ్యాలు చాలా రమ్యంగా వున్నాయి.

'మాలపిల్ల' ప్రారంభోత్సవంలో గోపాలరెడ్డిగారు 'రాజకీయాలలో ఎల్లావున్నా యితరవిషయాలలో రామబ్రహ్మంగారిచేయి అమృతహస్తమని శెలవిచ్చారు' అట్లే రామబ్రహ్మముగారు శ్రమతో డైరెక్టుచేసి ఆనుడి నిజమేననిపించారు.

భీమవరపు నరసింహారావుగారి సంగీతం చాలా చక్కగావుంది. బెంగాలీ మహారాష్ట్రపద్ధతినివున్న 'మాలపిల్ల' తల్లి వేషంతప్ప తక్కిన పాత్రలనన్నింటిని కళాదృష్టికి సత్యస్వరూపాలుగా నిరూపించిన ఆర్టు డైరెక్టరు యస్. వి. యస్. రామారావుగారు ప్రశంసాపాత్రలు.

నటవర్గంలో అగ్రస్థానమలంకరించేవారు గోవిందరాజుల వెంకటసుబ్బారావుగారు. గిరీశంగారుగా నాటకరంగంలో ఆంధ్రుల అభిమానంపొందినారు. 'తీటకొద్దీ తెరఎక్కుతున్నానని' అన్నారు. ప్రథమంలో. కాని వారినటనాకౌశల్యంతో నేడు ఆంధ్రులఅందరికి 'మాలపిల్ల'ను చూచునట్లు తీటపుట్టిస్తున్నారు. వారుధరించిన సుందరామశాస్త్రి పాత్రను అతి గంభీరంగా మొదటినుంచి తుదివరకు చాకచక్యంగా నడిపారు, సుబ్బారావుగారు జగమెరిగిన బ్రాహ్మణులు కదా! నాయిక పాత్రధారి కుమారి కాంచనమాల. ఈమె తనపాత్రను అభినయించటానికి చాలాకష్టపడింది. ఆమెకు అనసూయ పాత్రధరించిన సుందరమ్మగారిని కొంతచలాకీని ఇచ్చివుంటే కథ ఇంకా రసవంతంగా వుండేది.

నాయక చెల్లెలు వేషం. కుమారి సుందరమ్మ చాలా బాగానిర్వర్తించింది. నవీనబాలబాలికలలో కలిగేమార్పులు యీహరిజనబాలికలోకూడా పూర్తిగా కనపడుస్తున్నాయి.

తక్కిన పాత్రలలో చౌదరిపాత్ర. చక్కగావుంది. సభలలో గీతాలు చదవడం, అతనిత్యాగశీలత చాలా బాగావున్నాయి.

కథలోని లోపాలుచెప్పాలంటే చాలాతక్కువ—శంపాలతను చనువుచేసుకొనుటలో నాగరాజు కొంత భిడియ పడ్డాడు. తరువాత కళ్యాణపురంలోనున్నది ఒక్క బ్రాహ్మణుని గృహం మూడు మాలకొంపలు తప్ప వేరు ఎవరూలేనట్టు కనుపించుచున్నది. కాని మాలలు మాత్రం చాలామందే సిద్ధమయేవారు సీనులో

కథవ్రాసినవారు ఆంధ్రకథకులలో ఆంధ్రుల ఆదరణపొందినగుడిపాటి వెంకటచలంగారు దానిని తెరకనుగుణ్యంగా వ్రాసినవారు ఆంధ్రవిశారద తాపీ ధర్మారావుగారు.

ఇందలి పాటలు, గీతములు ఆంధ్రవిశారద తాపీ ధర్మారావుగారు,

కీర్తిదేహుడు బసవరాజు అప్పారావుగారు రచియించినవి.

మొత్తంమీద ఆంధ్రదేశమున బయలువెడలిన తెలుగు ఫిల్ములలో సారథివారి 'మాలపిల్ల' తేట అని చెప్పాలి. ఇట్టి తెనుగుతేటను సృష్టించి గూడవల్లి రామబ్రహ్మగారి శక్తి చాలాప్రశంసనీయమైనది. దానిని ఆంధ్రుల కండ జేయుచున్న సరస్వతీటాకీసువారు ఎంతయు ప్రశంసా పాత్రులు.

౧౦౦-వ పుట తరువాయి.]

కాని అధికారమున వారు ప్రబలులై ఉన్నారు. కావున తలచుకొనుచో మద్రాసుగవర్నరు సిఫారసునుకూడ వారు మార్పించుటకు సమర్థులైయున్నారు. కావున కృతకృత్యులమగు వరకు, మదరాసులో పాగావేయువరకు మనము మద్రాసు విషయమున ఆందోళన విరమించనేకూడదు, సడలించనైనకూడదు తీవ్రతరముగ సాగింపవలసినదే. నిశ్చితార్థము నివ్వటిల్లువరకును మనము నిద్రపోకూడదు.

పానగల్ ప్రభువువంటి ప్రజ్ఞామతిచే ప్రతిపాదితమై, రామదాసు పంతులువంటి ప్రతిభావంతునిచే ప్రచారమునకు తీసికొనిరాబడి, రాధాకృష్ణన్‌వంటి వేదాంతిచే ఆశీర్వాదమందిన మద్రాసు ఆంధ్రరాజధాని కావలయునను ఆకాంక్షకు విపర్యాసము వాటిల్లకుండుగాక అని కోరుచున్నాము.

౨౦-వ ఆంధ్ర మహాసభవారి కొన్ని తీర్మానములు

౧

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము

చిరకాలమునుండి ఆంధ్రులు వ్యాపకముచేయుచున్న భాషాప్రయుక్త రాష్ట్రసిద్ధాంతమును మదరాసుశాసనసభలు రెండును గత మార్చిమాసంలో ఏకగ్రీవంగా అంగీకరించినందులకు, మదరాసు గవర్నమెంటువారు ఆంధ్రరాష్ట్రమును గూర్చి ఇండియాకార్యదర్శిగారికి వెంటనే చర్యగైకొనమని సిఫార్సుచేసినందులకు ఈసభవారు వారికి హృదయపూర్వకంగా వందనములర్పించుచున్నారు. ఇండియా కార్యదర్శి అచిరకాలంలో నేతగు చర్యను గైకొని ఆంధ్రరాష్ట్రమును వెంటనే స్థాపించెదరుగాక యని కోరుచున్నారు.

౨

ఆంధ్రరాష్ట్రపు సరిహద్దులు

ప్రభుత్వంవారు సరిహద్దు నిర్ణయసంఘమును ఎర్పరచినయెడల వారికి తగిన సలహాలను అన్ని విషయములను ఆలస్యము లేకుండా అందించుటకు ఈ మహాసభ తరఫున ఒక సరిహద్దు నిర్ణయసంఘమును నియమించి వారు 1939 జనవరీలోపుగా ఆంధ్రరాష్ట్ర సరిహద్దులను వలసిన జనసంఖ్యతో బాటు నిర్ణయించి ఆంధ్రరాష్ట్ర పటమును గూడా తయారుచేయవలెనని ఈ సభవారు తీర్మానించిచున్నారు.

౩

శ్రీబాగ్ ఒడంబడిక

బెజవాడలో జరిగిన ఆంధ్రమహాసభవారి నిర్ణయము ననుసరించి ఉపసంఘమువారు రాయల సీమవారికిని ఉత్తరాంధ్రులకును మధ్యను చేసికొన్న 'శ్రీబాగు ఒడంబడిక'ను యీమహాసభవారు ఆమోదించుచున్నారు.

౪

ఆంధ్రరాష్ట్ర రాజధాని

ఆంధ్రరాష్ట్రమునకు మదరాసు రాజధానీ పట్టణముగా నుండవలెనని యీ మహాసభవారు కోరుచున్నారు.

౫

విశ్వకళాపరిషత్తు—రాయలసీమ

రాయలసీమవారికిని ఉత్తరాంధ్రులకును ఆంధ్రవిశ్వకళాపరిషత్తువిషయమై లోగడ కలిగిన తగాదాలను వారించి రాయలసీమను ఆంధ్ర యూనివర్సిటీలో చేర్చుకొనుటకు వెంటనే శాసనసభలో ఆంధ్రసభ్యులు ప్రతిపాదించి అందులకు వలసిన ఉత్తర్వులను 1939 మార్చిలోపల తెప్పించవలెననియు, ఆంధ్రమహాజనులందరును యీ ఏకీకరణమునకు వలసినకృషి చేయవలసినదనియు యీ సభవారు కోరుచున్నారు.

౬

చిత్రకళ

ఆధునిక ఆంధ్రకళా విజ్ఞానమునకు కీర్తిశేషులైన దామెర్ల రామారావుగారు మూలపురుషులు కనుకను, వారి కళానైపుణ్యమువలనను కృషివలనను ఆంధ్రకళకు వ్యక్తిత్వము గౌరవము విశిష్ట సంప్రదాయమును ఏర్పడినవి కనుకను, రామారావుగారి చిత్తరువులను ఒక గ్యాలరీ రూపముగా నిర్మించుట ఆంధ్రకళను అభివృద్ధిపరచుట అను ఉద్దేశ్యములతో వారి చిత్తరువులను ఒక పబ్లిక్‌ట్రస్ట్‌గా ఏర్పరుపబడుటను యీ సభవారు ఆమోదించుచు కళాపోషకులును కళాభిమానులునగు ఆంధ్రమహాశయులందరును యీ ట్రస్ట్‌కు సహాయపడవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

Printed at the Andhrabhumi Printing Works, Vepery, Madras.
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.